

ఖమ్మం నగరంలో గణేష్ మండపాలను సందర్శించిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి (వార్త 2లో)


# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 25 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 12




# కొలిక్కిరాని స్పష్టత

పొంగులేటికి పాలేరు

తుమ్మలకు ఖమ్మం కేటాయించే అవకాశం

మధిర, భద్రాచలంలో సిట్టింగ్‌లకే టికెట్లు

మిగతా వాటిలో అభ్యర్థులపై కొనసాగుతున్న సర్వే

వామపక్షాలతో పొత్తు కుదిరితే కాంగ్రెస్‌కు ప్రయోజనమే...!

నేడు పాలేరు నాయకులతో షర్మిల భేటి



**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం బ్యూరో) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాల్లో ఇంకా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై స్పష్టత రాలేదు. కాంగ్రెస్‌లో మాత్రం అనూహ్య మార్పులు జరుగుతున్నాయి. ఖమ్మం, కొత్తగూడెం అనుకున్న పొంగులేటికి పాలేరు టికెట్ దక్కబోతుందన్న వార్తలు జిల్లా వ్యాప్తంగా ఆదివారం గుప్పుమన్నాయి. ఖమ్మంలో తుమ్మల పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇక పోతే వామపక్షాలతో కాంగ్రెస్ పొత్తు కుదిరితే వారికి ఏఏ స్థానాలు ఇవ్వాలనే దానిపై కాంగ్రెస్ పెద్దల్లో మేధోమధనం జరుగుతోంది. మరో వైపు వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సోమవారం హైదరాబాద్‌లో పాలేరు నియోజకవర్గ నేతలతో భేటి కానున్నారు.

**మధిర, భద్రాచలంపై స్పష్టత**

ఈసారి ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థుల విషయంలో కాంగ్రెస్ పార్టీకి మధిర, భద్రాచలం విషయంలో స్పష్టత ఉంది. మిగతా వాటిపైనే చర్చలు జరుగుతున్నాయి. మధిరలో ఈసారి కూడా సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, భద్రాచలం నుండి సిట్టింగ్ ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య పోటీ చేయనున్నారు.

**సర్వేలపై సర్వేలు...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మధిర, భద్రాచలం మినహా మిగతా వాటిలో అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్‌కు తలనొప్పిగా మారింది. అయితే పాలేరుకు పొంగులేటి, ఖమ్మానికి తుమ్మల వస్తున్నారనే ప్రచారం చేస్తున్న నేపథ్యంలో మిగతా స్థానాల పరిస్థితేంటనేది అర్థంకాక 2లో..



## నేడు కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి తుమ్మల

ఖమ్మంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి తొలిసారిగా మాజీ మంత్రి తుమ్మల సోమవారం రానున్నారు. కాంగ్రెస్‌లో చేరాక హైదరాబాద్ నుండి తొలిసారి తుమ్మల ఖమ్మం వస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా కార్యాలయానికి తుమ్మల రానున్నారు. ఆయన వెంట సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రేణుకాచౌదరి రానున్నారు.



## పోరు తెలంగాణకు ఆ గొంతుకే ఆయుధం

- గద్దర్, జహీర్ అలీఖాన్కు సాంస్కృతిక నివాళులర్పించిన కవులు, కళాకారులు
- పీడిత, తాడిత, అణగారిన వర్గాలకు గద్దర్ ఆట..పాట ఒక భరోసా
- స్మారక స్ఫూర్తి సదస్సులో వక్తలు

8 లో




## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేదు

- ఉద్దేశపూర్వకంగానే కాలయాపన
- ఏ జిల్లాల్లో లేని అనుమతులు ఖమ్మంలో ఎందుకు..?
- జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- ఈ నెల 30 లోపు అధికారిక స్పందన రాకుంటే ఆందోళన

--- విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

వివరాలు 2లో..

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేదు

--- ఉద్దేశపూర్వకంగానే కాలయాపన

--- ఏ జిల్లాల్లో లేని అనుమతులు ఖమ్మంలో ఎందుకు..?

--- ముఖ్యమంత్రి హామీతోనే జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

--- ఈ నెల 30 లోపు అధికారిక స్పందన రాకుంటే ఆందోళన చేపడతాం

--- విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం బ్యూరో):** జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేకనే ఉద్దేశపూర్వకంగానే కాలయాపన చేస్తోందని, ఆర్థిక మంత్రి హరీష్ రావు ఇలాఖాతో పాటు ఏ జిల్లాల్లో లేని అనుమతులు ఖమ్మంలోనే ఎందుకనీ అంటూ, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ప్రకారంగానే వెంటనే జర్నలిస్టులందరికీ ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని సుందరయ్య భవన్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ... జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో తెలంగాణ రాకముందు హామీలు ఇచ్చారు తెలంగాణ వచ్చినాక గత పది సంవత్సరాలుగా హామీలు ఇస్తున్నారే కానీ సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. పాత్రికేయ సంఘాలు చాలా కాలంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. అదేవిధంగా సిపిఎం పార్టీ కూడా అనేక సందర్భాల్లో ఈ సమస్యను ప్రస్తావించాం. జిల్లావ్యాప్తంగా ధర్నా కార్యక్రమం నిర్వహించాం సిపిఎం పార్టీ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యపై ధర్నా చేసిన రోజే అనేక సంఘాలు సంఘీభావం తెలిపాయి. ప్రభుత్వం నుండి కూడా హామీ ఇచ్చారు. రెండు జర్నలిస్ట్ మహాసభల్లో పాల్గొన్నాం అధికార పార్టీ ఎమ్మెల్యేలు జిల్లా మంత్రి హామీ ఇచ్చారు. 3 నెలల్లో సమస్య అయిపోతుందన్నారు. ఖమ్మంలో బిఆర్ఎస్ సభ జరిగింది. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చాం. ఆ సభలో సీఎం మాట్లాడుతూ.. కోర్టులో ఆటంకాలు తొలగిపోయాయని జిల్లా కేంద్రంతో పాటు మండలాల వారిగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సభలోనే మంత్రులు హరీష్ రావు, అజయ్ కుమారులకు ఆదేశాలు ఇచ్చారు. పది నెలలు కావొస్తుంది ఇంకా కార్యచరణ దాల్చలేదు. 5 ఎకరాలు అన్నారు, 23 ఎకరాలు అన్నారు, ముఖ్యమంత్రి ఆదేశాలు అన్నారు.. అన్నీ ఆగిపోయాయి. అసలు ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి. జర్నలిస్టులు, వాళ్ళ కుటుంబ సభ్యులు కళ్ళల్లో ఒత్తులేసుకొని ఇళ్ల స్థలాలు ఎప్పుడొస్తాయోనని ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే ఇండ్ల స్థలాలు ఇవ్వడం సాధ్యం కాదు. ఎన్నికలు అయిపోయిన తర్వాత హామీలు ఇచ్చినవారు, వాగ్దానం చేసిన వారు ఉంటారనే గ్యారెంటీ లేదు. మళ్లీ సమస్య మొదటికి వస్తుంది.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం ప్రభుత్వానికి ఇష్టం లేకనే ఆలస్యం జరుగుతోంది. మనసుంటే మార్గం ఉంటుంది. అనేక జిల్లాల్లో చాలాచోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఉన్నారు. ఆర్థిక మంత్రి హరీష్ రావు తన ఇలాఖాలో కూడా ఇచ్చారు. అక్కడ లేని సమస్య ఇక్కడ ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. అందుకనే ఉద్దేశపూర్వకంగానే బిఆర్ఎస్ ప్రభుత్వం పైకి మాటలు చెప్పినా.. జర్నలిస్టులందరికీ హామీ ఇచ్చినా.. వాగ్దానం చేసినా.. మభ్యపెడుతూనే కాలయాపన చేస్తున్నారు. చిత్తశుద్ధితో ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది అర్థమవుతుంది. ఎకరం భూమి రిజిస్ట్రేషన్ వేల్యూ 5 లక్షల కంటే ఎక్కడా లేదని, బహిరంగ మార్కెట్లో ప్రైవేట్ భూములు ఎకరానికి 3 నుండి, 5 లేదా 6 కోట్లు ఉంది. కానీ ఆ భూమి రిజిస్ట్రేషన్ వ్యాల్యూ 4 లక్షలే ఉందన్నారు. అయినా ప్రభుత్వ భూమికి అంత వ్యాల్యూ ఏంటని.. కుంటి సాకులు తప్ప మరేమీ లేదన్నారు. వాస్తవానికి జర్నలిస్టులు తెల్ల కార్డు ఓల్డర్లు. తక్కువ ఆదాయం ఉన్నవారు నాలుగో తరగతి ఉద్యోగులతో కూడా పోలిక లేదు. ప్రభుత్వం జాప్యం చేయకుండా, కుంటి సాకులు చెప్పకుండా.. నిజాయితీ ఉంటే, చిత్తశుద్ధి ఉంటే జర్నలిస్టులను ఆదుకోవాలనే ఆలోచన ఉంటే ఆలస్యం చేయకుండా ఇప్పుడే ఉచితంగా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ నెల 30వ తారీఖు లోపు అధికారిక స్పందన రాకుంటే సిపిఎం పార్టీ చొరవ తీసుకొని అన్ని రాజకీయ పార్టీల వారిని, ప్రజా సంఘాలను, జర్నలిస్టు సంఘాలను సమావేశపరిచి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, నండ్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

### – వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని సుందరయ్య నగర్, గాంధీనగర్, జహీర్ పుర తండా, శ్రీనివాసనగర్, బోనకల్ రోడ్, శ్రీరామ్ నగర్, బి.కె. బజార్, రిక్కాబజార్, కైకొండాయిగూడెం, పాండురంగాపురం, గాంధీచౌక్ తో పాటు రఘునాథపాలెం మండలంలోని రాంక్యా తండా తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన, ప్రత్యేక పూజాది కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కార్పొరేటర్ దొడ్డా నగేష్, కొప్పెర ఉపేందర్, షేక్ ఇమామ్, బోడా శ్రావణ్ కుమార్, దుంపల రవికుమార్, బాణాల లక్ష్మణ్, పాలకుర్తి నాగేశ్వరరావు, చెల్లా రామకృష్ణ రెడ్డి, అర్వపల్లి శివ, రుడావత్ రమాదేవి, కాంపాటి రమేష్, ఉపేందర్, షేక్ కరీం, శీతల హరినాథ్, ఉత్తేజ్, రాము, యువనేత గోపి తదితరులు ఉన్నారు.



## చెవిలో పువ్వులతోటి అంగన్వాడీల వినూత్న నిరసన

**చర్ల, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు చేస్తున్న నిరవధిక సమ్మెపై మంత్రి సత్యవతి రాథోడ్ అబద్ధాలతోటి గారడి చేస్తున్నారంటూ చెవుల్లో పువ్వులు పెట్టుకుని ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం. విజయశీల, సిఐటియు మండల కన్వీనర్ పాయం రాధాకుమారి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా జీతాలు పెంచామని మంత్రి సత్యవతి రాథోడ్ అబద్ధాలు చెబుతున్నారని, దేశంలో అనేక రాష్ట్రాల్లో తెలంగాణలో ఇచ్చే జీతం కంటే ఎక్కువ జీతం, సౌకర్యాలు హక్కులు అంగన్వాడీ సిబ్బందికి ఉన్నాయని వారన్నారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు ఐసిడిఎస్ మంత్రి సిద్ధమేనా అని సవాల్ విసిరారు. సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయమని పోరాడుతుంటే దాని గురించి ప్రస్తావించకుండా ప్రభుత్వం సమస్యలను పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం ఆగదని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు, కృష్ణవేణి స్వరూప, విజయలక్ష్మి, త్రివేణి, భారతి,అనురాధ,సత్యవతి శోభారాణి,కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు।



## అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం న్యూస్) :** స్థానిక జూబ్లీ పుర ప్రాంతంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఆదివారం నిర్వహించిన అన్న దానం కార్యక్రమాన్ని బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదని అన్నారు.కమిటీ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. సామాజిక కార్యక్రమాలతో పాటు ఆద్యాత్మిక కార్యక్రమాలు కూడా చేపడుతున్న కమిటీ సభ్యులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్ లో కూడా ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలనిఆయన ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, స్తంభాద్రిఉత్సవ సమితి బాధ్యులు వినోద్ లాహౌటి,కీసర జయపాల్ రెడ్డి,అల్లిక అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## కొలిక్కిరాని స్పష్టత

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. మరోవైపు వామపక్షాలతో పొత్తు కుదిరితే ఏ ఏ స్థానాలు త్యాగం చేయాల్సి వస్తుందోనని మరో పక్క ఆందోళన చెందుతున్నారు. వామపక్షాలతో దోస్తీ కుదిరితే ఈ జిల్లాలో కాంగ్రెస్‌కు లాభం చేకూరనుంది. గతంలో వామపక్షాలతో కలిసి జిల్లాను క్లీన్ స్వీప్ చేసిన సందర్భాలు ఉన్నాయి. మరి ఈ సారి ఏం చేస్తారనేది ఈ నెల చివరికల్లా తేలనుంది.

**పాలేరుకు పొంగులేటి – ఖమ్మానికి తుమ్మల ..?**

పాలేరులో పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు పోటీ చేస్తారనే ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగానే శని వారం, ఆదివారాల్లో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటితో పాటు ఆయన అనుచరులు పర్యటనలు జరిపారు. గణేష్ మండపాలను సందర్శించి ఆర్థిక సాయం చేశారు. తిరుమలాయపాలెంలో పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించారు. దీంతో పాలేరులో పొంగులేటి పోటీ చేస్తారనేది అర్థమవుతోంది. ఇకపోతే ఖమ్మంలో మాజీ మంత్రి తుమ్మల పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. ఖమ్మంలో ఆయన సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగానే ఉన్నాయి. వీరంతా తుమ్మలకు సహకరించే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. అనాధిగా వస్తున్న కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌తో పాటు తుమ్మల సామాజిక వర్గం, మైనార్టీలు ఓట్లు తుమ్మలకు కలిసొస్తుందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నారు. ఏదిఏమయ్యేది ఈ నెలాఖరు కల్లా తేలనుంది.

## కావ్య హాస్పిటల్స్ సీఈఓ డాక్టర్ కావ్యచంద్ యలమూడికి అరుదైన పురస్కారం

**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** ఖమ్మానికి చెందిన కావ్య హాస్పిటల్స్ సీఈఓ డాక్టర్ కావ్యచంద్ యలమూడి కి భరత దేశం లో ఇన్సిట్స్ సక్సెస్ మ్యాగజైన్స్ వారు నిర్వహించిన సర్వే లో 35 అండర్ 35 విషనరీ లీడర్స్ టూ వాచ్ ఇన్ 2024 లో చోటు దక్కింది. ఉభయ రాష్ట్రాలలో ఖమ్మం నుండి డాక్టర్ కావ్యచంద్ యలమూడి కి మాత్రమే చోటు దక్కింది. ఈ సందర్భంగా కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి సిబ్బంధి హర్షం వ్యక్తం చేశారు



# పాలేరు ప్రజల సుఖశాంతులే పొంగులేటి లక్ష్యం

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి చావా శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్ ):** పాలేరు ప్రజల సుఖశాంతులే పొంగులేటి లక్ష్యమని పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ పేర్కొన్నారు. పాలేరు ప్రజలు సుఖశాంతులు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని మండల పరిధిలోని కొక్కిరేణి ఎర్రగడ్డ గోపాలపురం తిమ్మక్కపేట తెట్టెలపాడు పిండిప్రోలు తిరుమలాయపాలెం గ్రామాల్లో గణేష్ విగ్రహ ఉత్స కమిటీలకు పూజా సామాగ్రి కోసం 5000 రూపాయలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. మొదట కొక్కిరేణి స్టేజి వద్ద శీనన్న అభిమానులు పెద్ద ఎత్తున వారికి ఘన స్వాగతం పలికారు. సుమారు 200 బైకులతో ర్యాలీ నిర్వహించారు. మొదట గ్రామంలో గణేశుడికి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, చావా శివరామకృష్ణ. రామ సహాయం నరేష్ రెడ్డి. బెల్లం శ్రీనివాస్ పూజలు నిర్వహించారు.



అనంతరం వారు మాట్లాడుతూ పాలేరు ప్రజల కష్టాలు తొలగిపోవాలని, ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణేష్ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయబోతున్నారన్న సమాచారంతో శీనన్న అభిమానులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంకో రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నందున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నుండి పోటీ చేస్తారని అభిమానులు ఎంతో ఉత్సాహంతో భారీ ఎత్తున ప్రజలు పార్టీలకు అతీతంగా గణేష్ పూజలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామ సహాయం మహేష్ రెడ్డి జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాజీ వైస్ ఎంపీపీ చామకూరి సురేందర్ ఎర్రగడ్డ సర్పంచ్ గడ్డి కొప్పుల రాజు తిమ్మక్కపేట సర్పంచ్ చుంచు రాములు తిమ్మకపేట మాజీ సర్పంచ్ సంద్ర వెంకటేశ్వర్లు పిండిప్రోలు మాజీ సర్పంచ్ తాతా బిక్షమయ్య కర్నాటి శ్రీనివాసరావు బత్తుల రవికుమార్ మట్టపల్లి చంద్రారెడ్డి యన్నం సుధాకర్ రెడ్డి జాల కిరణ్ పోట్ల వరప్రసాద్ వా లూరు సత్యనారాయణ పత్తి నాగేశ్వరరావు గడ్డి కొప్పుల వినోద్ ఆలస్యం నరేందర్ యరగాని లాలయ్య వడ్డే హరీష్ దొడ్డ గురవయ్య చామకూరి శ్రీనివాస్ రావూరి యాకూబ్ రావు కొలిచలం వెంకటేశ్వర్లు గుగులోత్ వీరన్న పుసులూరి సురేష్ టెంకటి నాగేశ్వరరావు చామకూరి నరసయ్య చల్లా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు

# గుణాధీశాయ నమోస్తుతే...

## కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**– కూసుమంచి మండలంలో పర్యటన**

**– వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**



**కూసుమంచి, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** ఏకదంతాయ... వక్రతుండాయ... గౌరీతనయాయ వినాయకుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరినీ సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని... సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో సస్యశ్యామలం కావాలని కోరుకుంటూ గణనాథునికి తెలంగాణ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నాయకన్ గూడెం, కూసుమంచి, పాలేరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. విరాళాలను కానుకగా సమర్పించారు. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, సర్పంచ్ లు చందా మోహన్, సూర్యనారాయణ రెడ్డి, భూపాల్ రెడ్డి, కిరణ్, భద్రం, మైపాల్, భద్రం, మదాసు ఉపేందర్, వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, సుధాకర్ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, జీవన్ రెడ్డి, బీష్మాచారి, సత్యనారాయణ, కేశవరెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, ఎందుర్తి వెంకట్ రెడ్డి, సైదానాయక్, వీర్యా నాయక్, మల్సూర్, చందర్, పుల్లారెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, వీరన్న, గంగయ్య తదితరులు ఉన్నారు.

# ఖమ్మంరూరల్ మండలంలో పొంగులేటి పర్యటన

**– వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**



**ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని కె.ఎల్. ఆర్. బృందావనం, రాజీవ్ గృహకల్ప, నడిమితండా, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లేలా చూడాలని వినాయకున్ని వేడుకున్నారు. ఆయా మండపాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కారించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, ముత్తగూడెం సర్పంచ్ గోనె భుజంగ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ఏనుగు వెంకట రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కర్లపూడి భద్రకాళి, ఉత్తేజ్, చీకటి శ్రీను, నగేష్, కె.వి. చారి, భూక్య కళ్యాణ్, ప్రభాస్, శ్రీ కళా రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా క్రీడల ముగింపు వేడుకలు



**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం న్యూస్) :** ఖమ్మంలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల ఆవరణలో మూడు రోజులుగా జరుగుతున్న ఖమ్మం నగర నార్త్ జోన్ క్రీడలు ఆదివారంంతో ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిఇబి సెక్రటరీ నారాయణ హాజరై మాట్లాడుతూ క్రీడలతో మనిషి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రీడలతో సమైఖ్య భావన పెంపొందుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందచేశారు. అండర్–14 విభాగంలో కబడ్డీ బాలురు జిహెచ్ఎస్ ఎన్ఎస్సి కాలనీ ప్రథమ బహుమతిని గెలుచుకుంది. అండర్–17 విభాగంలో నిర్మల్ హృదయ్, బాలికలు అండర్–14 కబడ్డీలో జిహెచ్ఎస్ ఎన్ఎస్సి కాలనీ ప్రథమంగా నిలిచారు. ఖోఖో జూనియర్, బ్లూమింగ్ మైండ్స్, వాలీబాల్ జూనియర్‌లో గోర్కి పబ్లిక్ స్కూల్, త్రోబాల్ జూనియర్‌లో గోర్కి పబ్లిక్ స్కూల్ మొత్తంగా ఓవరాల్ చాంపియన్‌గా గోర్కి పబ్లిక్ స్కూల్ నిలిచింది. ఈ క్రీడలకు కన్వీనర్‌గా ఎం.శంకర్‌రావు, కార్యదర్శి కె.కృష్ణమూర్తి వ్యవహరించారు. వేదిక అవకాశం కల్పించిన బ్లూమింగ్ మైండ్ అధినేత పైడిమర్రి అశోకరెడ్డి, ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమార్, పిఇటిలు కృష్ణయ్య, సంపత్‌కుమార్, బాబూరావు, మహేష్‌కు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఆయా పాఠశాల బాలబాలికలు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో తహాశీల్దార్ కార్యాలయం ముందు జరుగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. అంగన్వాడి ఉద్యోగులను ఉద్దేశించి సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. కనీస వేతనం 26,000 ఇవ్వాలని అన్నారు. 14 రోజులుగా సమ్మె చేస్తుంటే కనీసం ప్రభుత్వం స్పందించడం లేదని ఈ విధంగా స్పందించకుంటే రాష్ట్రమంతటా పెద్ద ఎత్తున ఎర్రజెండా నీడన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు సిద్ధారపు సుబ్బారెడ్డి, పాండవుల బిక్షం, సిపిఐ సీనియర్ నాయకులు సబ్కా నాగేశ్వరరావు, అఖిలభారత యువజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జహూర్, ఏఐటీయూసీ సారపాక అధ్యక్షులు ఎండి సాజిద్ మండల కార్యవర్గం సభ్యులు దాసరి మల్సూర్, బంజర శాఖ సెక్రెటరీ పేరం వెంకటేశ్వర రెడ్డి. అంగన్వాడి నాయకులు జీవి వెంకటరమణ, రెడ్డి అరుణ, శ్రీదేవి, రచన, రజిని, శంకర్ పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవ కమిటీ వద్ద అన్నదానం

**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సైదులు కరాటే స్కూల్ వారి ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ వద్ద ఏర్పాటు చేసిన గణేషుని మండపం వద్ద భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ కంటెస్ట్ అభ్యర్థి దేవకి వాసుదేవరావు పాల్గొన్నారు. మండపంలో ఉన్న గణేష్ ని దర్శించుకుని సిరి సంపదలతో , ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలందరూ బాగుండాలని వేడుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రముఖ వైద్యులు శీలం పాపారావు, ఈదుల వీరభద్రం – జ్యోతి , గడ్డం పుల్లారావు, భవాని, తూముల రవి – పద్మావతి, దేవకి వాసుదేవరావు లకు నిర్వాహకులు గోపతి సైదులు కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సఫియా, ఆర్.ఎం.పి డాక్టర్ చిన్ని, అజయ్ భావనాసి, శశి పవన్, కమిటీ సభ్యులు అన్వర్, మున్నా, సమీర్, లాలు, గౌస్య, సఫియా, రజియా, సమీనా, విగ్నేష్ , పాల్గొన్నారు.

# చరణ్ పై అక్రమ కేసు, అరెస్టను నిరసిస్తున్నాం

## సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** గొత్తికోయల సమస్య లపై సోమవారం భద్రాచలంలో నిర్వహించనున్న సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ప్రదర్శన కార్యక్రమ ప్రచారాన్ని చేస్తూ కరపత్రాలు పంచుతున్న తమ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల పోలీసులు అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పేర్కొన్నారు. గొత్తికోయలను పౌరులు గా గుర్తించాలని, వారికి పోడు హక్కులతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన చేయనున్న నేపథ్యంలో అక్రమంగా కేసు బనాయించి అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. కావాలనే బాంబులు, ఏదో వస్తువులు పోలీస్ లే తెచ్చిపెట్టి మావోయిస్ట్ అని అబద్ధపు కేసు నమోదు చేసి జైల్ కు పంపించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఇటీవల వరద బాధితుల, చర్ల మండలం సమస్య ల పై, ఇసుక మాఫియా పై చరణ్ పోరాటాలు జరిపారని, పోలీసులు ఆ కక్ష్య తోనే ఈ అక్రమ కేసు నమోదు చేశారని, వెంటనే దీనిని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు.

# మహిళకు ప్రాధాన్యం దక్కాలి...

**ఇంకా ఎన్నాళ్ళు పురుష ఆధిపత్యం..**
**పార్టీ కోసమే మా కుటుంబం నిలిచింది...**
**కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి**



**కూసుమంచి, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** పార్టీలో మహిళలకు ప్రాధాన్యత పెరగాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవిరెడ్డి పేర్కొన్నారు. పాలేరులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాధవి రెడ్డి మాట్లాడారు. హైద్రాబాద్‌లో ఇటీవల జరిగిన విజయ సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన ప్రచారాన్ని ప్రారంభించారు.. తొలుత పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరాశలో ఉన్న సమయంలో పార్టీ బలోపేతం కోసం ఎంతో శ్రమపడి పార్టీను నిలబెట్టిన మొదటి వ్యక్తిని తానేనని అన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందల ఉపేందర్ రెడ్డి పార్టీ మారిన తర్వాత ఒక్కరు కూడా కాంగ్రెస్ కార్యకర్తలు పట్టించుకోని దాఖలాలు లేవని, ఆనాడు కాంగ్రెస్ కార్యకర్తల మనోవేదన చూసి పార్టీ కార్యక్రమాలను ముందుకు నడిపి కార్యకర్తలు ఉత్సాహం నింపానని అన్నారు. ఆ తర్వాత అనేక మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ తరఫున నుండి ప్రచారం చేశారు. కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు నడిపింది మహిళగా తానే. రాబోయే ఎన్నికల్లో అటు సామాజిక వర్గ పరంగా, ఇటు మహిళా రిజర్వేషన్లు పరంగా చూసుకున్న ముందు వరుసలో తానే ఉన్నాను. ముమ్మాటికి పాలేరు నియోజకవర్గం నుంచి రేణుక చౌదరి ఆశీస్సులతో పోటీలో నిలబడబోతున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏదైనా పరిస్థితులు తారతమ్యమైన అధిష్టానం ఎవరికీ సీటు ఎవరికి ఇచ్చినా వారికే మద్దతు ఇస్తామని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మరోసారి ఎగరవేస్తామని అన్నారు.

**మీడియాకు చురకలు..**

విలేకరి సమావేశంలోని మీడియాకు చురక లాంటి ఇచ్చారు మాధవిరెడ్డి.. ఉన్న వాస్తవాలను విస్మరించి మీడియా తప్పుడు కథనాలతో కొందరు వ్యక్తుల భజన చేస్తుందని ఆరోపించారు. ఇకనైనా మీడియా నిజ నిజాలు తెలుసుకొని వాస్తవ కథనాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, మాజీ జెడ్పీటిసి మీసం ముత్తయ్య, తేజవతి ఇమ్రాన్, గుగులోతు బాబురావు, బానోతు రఘునాయక్, బానోతుల లక్ష్మణ్ నాయక్, దండా సత్యనారాయణ, తేజావత్ బాబు, ముల్కూరి మధుసూదన్ రెడ్డి, బండారుపల్లి శ్రీనివాసు, ఆలేటి రాంబాబు, అంబాల లింగయ్య, మొక్క ఉపేందర్, గాజుల పిచ్చయ్య, మక్కా రామకృష్ణ, మునగంటి రాములు, పెద్ద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు జెడ్పీ ఛైర్మన్ శంకుస్థాపన



**మధిర, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం విడుదల చేసిన 30 కోట్లతో మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డ్ నందు పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శంకుస్థాపన చేశారు . 3వ వార్డు అంబరుపేట లో సుమారు 1 కోటి 11లక్షల విలువ చేసే సిసి రోడ్ల నిర్మాణ పనులుకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కలిసి చేశారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల హర్షం వ్యక్తం చేస్తూ మధిర మున్సిపాలిటీలోమూడో వార్డు కౌన్సిలర్ కర్నాటి భారతి సర్వయ్య హయాంలో అనేక ప్రజల సమస్యలు పరిష్కరించబడ్డాయని,మూడో వార్డ్ అభివృద్ధికి తోడ్పాటు అందించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కి, మున్సిపల్ చైర్ పర్సన్ లతా జయకర్ , పాలక మండలికి ప్రత్యేక ధన్యవాదాలను వార్డు ప్రజలు తెలియజేశారు.మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి సీఎం కేసీఆర్ మంజూరు చేసిన 30 కోట్ల రూపాయల్లో మూడో వార్డ్ అభివృద్ధికి కేటాయింపుతో వార్డులోని బురదమయంగా ఉన్న కాలనీలో రోడ్లన్నీ సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం ఎంతో ఆనందదాయకంగా ఉందని,తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ కు, బిఆర్ఎస్ పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలను వార్డ్ ప్రజల తరఫున కౌన్సిలర్ కర్నాటి భారతి సర్వయ్య తెలియజేశారు.రాష్ట్రంలో ప్రతి ఒక్క ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ బిఆర్ఎస్ రావాలి..మధిర నియోజకవర్గంలో కమలఅన్న ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టాలి ఈ సందర్భంగా కోరారు.కోట్ల రూపాయల నిధులతో ట్యాంక్ బండ్ నిర్మాణం, వైకుంఠధామం నిర్మాణం, అస్తవ్యస్తంగా పరిష్కారం గాని ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న సమస్యల పరిష్కారం ఈ పాలకమండలి హయాంలో జరగడం నాకు ఎంతో గర్వంగా ఉందని కౌన్సిలర్ కర్నాటి భారతి అన్నారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన, నియోజకవర్గం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు కృషి తో మధిర మున్సిపాలిటీ అభివృద్ధి చెందడం ప్రజలకు వరం అని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు ,కౌన్సిలర్లు, అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



**మధిర, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** గణేష్ ఉత్సవ కమిటీ సుందరయ్య నగర్, లక్ష్మి శ్రీనివాస్ థియేటర్ రోడ్డు ప్రాంతంలో వినాయక చవితి నవరాత్రులలో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తహశీల్దార్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు స్వహస్తాలతో భక్తులకు అన్నప్రసాదాలను అందజేస్తూ స్వామివారి సేవలో పునీతులయ్యారు. అదేవిధంగా సాయంత్రం ఐదు గంటలకు లడ్డు పాటను నిర్వహించిన అనంతరం గణేష్ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి భక్తుల సందోహం మధ్య మేళతాళాలతో కలర్ ఫోకసింగ్ లైటులతో అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరివేద వెంకటేశ్వరరావు, వార్డ్ కౌన్సిలర్ మల్లాది సవిత వాసు ,లీలా శంకర్, గడ్డం రమేష్, కర్నాటి శ్రీనివాసరావు, బెల్లంకొండ రామకోటయ్య, జట్ల సత్యనారాయణ, కర్నాటి కిరణ్ బాబు, చెరుకూరి కృష్ణారావు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గణపతి పూజ అన్నదాన కార్యక్రమాలలో ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** పట్టణంలోని వినాయక విగ్రహాల కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్లూరు శాంతినగర్ ,ఏకలవ్య నగర్ లో ఏర్పాటుచేసిన మహాగణపతి,పుల్లయ్య బంజరలో వెల్లంకి ఎస్టేట్ ,కల్లూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతి మండపం,బొమ్మరిల్లు ఎస్టేట్ నందు, కప్పలబంధం రోడ్డు,డబల్ బెడ్ రూమ్ కాలనీ ల నందు,ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి మండపాల్లో మహాగణపతి ప్రత్యేక పూజ కార్యక్రమా లు నిర్వహించారు. ఆర్యవైశ్య కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులను అభినం దించారు.ఆయా కమిటీల సభ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. నవరాత్రులు పూజా నిమజ్జనం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అన్ని ఇబ్బందులు తొలగి ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**... దీక్షలో ఆర్యవైశ్యులంతా పాల్గొనాలి**



**మధిర, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలోని మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో మధిర పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో 30 వ తేదీ శనివారం హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన దీక్ష కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆర్యవైశ్యులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు (నరసింహమూర్తి), జిల్లా మహాసభ అధికార ప్రతినిధి కుంచం కృష్ణారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వంగవేటి రాజశేఖర్, కోశాధికారి వేములపల్లి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి నందిగామ పురుషోత్తమరావు, వేముల నవీన్, గొండేల శబరి గణేష్, పరిశ శ్రీనివాసరావు, జుజ్జూరు రంజిత్ కుమార్ వజినేపల్లి నరసింహారావు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రూపు -1 ఫిలిమ్స్ పరీక్ష రద్దుకు ప్రభుత్వం,టిఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి నిదర్శనం

-నష్టపోయిన నిరుద్యోగులకు లక్ష రూపాయాలు నష్టపరిహారం అందించాలి -డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**ఖమ్మం, సెప్టెంబర్ 24(మనం న్యూస్)ః** మరోసారి తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడానికి ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ నిర్లక్షమే నిదర్శనం అని వెంటనే టి.యస్.పి.యస్.సి నీ ప్రక్షాళన చేసి, లక్ష రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు మద్దాల.ప్రభాకర్, షేక్.బషీరుద్దీన్ లు డిమాండ్ చేశారు. స్థానిక యన్.యస్.పి క్యాంప్ రోడ్డులో డి.వై.యఫ్.ఐ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఒక్కసారి పేపర్ లీకేజీ వల్లన ఈ రాష్ట్రంలో రెండవ సారీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి వచ్చిందని, మళ్ళీ నిర్వహించిన పరీక్షలో కూడా అదనంగా ఓఎంఆర్ షిట్స్ వచ్చాయని అభ్యర్థులు హైకోర్టుకు వెళ్ళారని, పేపర్ లీకేజీ తర్వాత కూడా ప్రభుత్వం, బోర్డు తగిన జాగ్రత్తలు తీసుకోలేదని అన్రాఉ. మళ్ళీ పరీక్ష పై అనుమానాలు వ్యక్తం అయినా వాటి గురించి చైర్మన్ కూడా స్పష్టంగా ప్రకటించలేదన్నారు. మళ్ళీ ఈ కమీషన్ నిరుద్యోగులకు భరోసా కల్పించేలా పరీక్ష నిర్వహించలేదన్నారు. ఈ పదేళ్ల కాలంలో వచ్చిన ఒకే ఒక్క గ్రూపు -1 నోటిఫికేషన్ ఇది అని, మళ్ళీ మళ్ళీ పరీక్ష రద్దు అయ్యిందని అన్నారు. ఎంతోకాలం వెచ్చించి, కొచింగ్ సెంటర్లు, హస్టల్స్ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వయస్సు రీత్యా కూడా ఇదే చివరి నోటిఫికేషన్ అని. భాధపడుతున్న అభ్యర్థులు ఎందరో ఉన్నారన్నారు. వారికి ప్రభుత్వం ఈ పరీక్ష నిర్వహాణలో ఎలాంటి భరోసా ఇవ్వలేదని, ముమ్మాటికి ఇది ప్రభుత్వం నిర్లక్ష్యమేనని అన్నారు. తక్షణమే విశ్వాసం కోల్పోయిన బోర్డ్ చైర్మన్ జనార్దన్ రెడ్డిని భర్తరఫ్ చేయాలన్నారు. మొత్తం కమీషన్ ప్రక్షాళన చేయాలని, ప్రస్తుతం కేసులో ఉన్న వారిని విధులు నుండి పూర్తిగా తోలగించాలని, భవిష్యత్ నిర్వహించే పరీక్షలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 30 లక్షల నిరుద్యోగులకు ప్రభుత్వం టీఎస్పీఎస్సీ పై.నమ్మకం కల్గించేలా బోర్డు ప్రక్షాళన చేయాలని వారు డిమాండ్ చేశారు. అభ్యర్థులు నష్టపోయిన సమయం, ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని లక్ష రుపాయాలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ జిల్లా నాయకులు చింతల. రమేష్, శీలం.వీరబాబు, దిండు.మంగపతి, బొడ్డు.మధు, రావులపాటి.నాగరాజు, చిత్తరు.మురళి, రంసెట్టి.సురేష్, శెభాష్ రెడ్డి, శ్యామ్ పాల్గొన్నారు.




# చంద్రబాబు అరెస్టుకు నిరసన

– ఏన్కూరులో కోవ్వొత్తుల ర్యాలీ

**ఏన్కూరు, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు సంఘీభావంగా ఆదివారం ఏన్కూరులో టిడిపి నాయకులు, చంద్రబాబు అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కమ్మవారి కల్యాణ మండపం నుండి తహసిల్దార్ కార్యాలయం, సాయిబాబా గుడి వరకు మేము సైతం బాబు వెంటే అంటూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అక్రమం అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన కూడలిలో కొవ్వొత్తులతో మానవహారం చేశారు. పలువురు మాట్లాడుతూ.. ఎటువంటి ఆధారాలు లేకుండా రాజకీయ కక్షతో చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. 40ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి మరక లేకుండా, 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రెండు తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబు అరెస్టు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఖండించారని గుర్తు చేశారు. చివరికి ధర్మమే గెలుస్తుందని, బాబు బయటికి వస్తారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయభాయి, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, ఎంపీపీ ఆరెం వరలక్ష్మి, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, తెదేపా ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆరెం రామయ్య, కమ్మ సంఘం మండల అధ్యక్షుడు తోట రాధాకృష్ణ, మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల, టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, నాయకులు కోపెల రామారావు, వక్కంతుల నాగార్జున, తాళ్లూరి అప్పారావు, అమరనేని వీరభద్రం, మాదినేని లెనిన్, జనార్ధన్, వేముల రమేష్ బాబు, చందమామ నరసింహారావు, తోట గిరిజ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.




# మూఢ నమ్మకాల నిర్మూలన సంఘంలో ఖమ్మం, జిల్లాకు ఇంచార్జ్, కార్యదర్శి,లు ఎంపిక

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్)ః** సెప్టెంబర్ 17 పెరియార్ జయంతి సందర్భంగా డా. భైరి నరేష్ ,సుజాత టీచర్, ఆధ్వర్యంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘాన్ని హైదరాబాద్,లో రవీంద్రభారతి, అంబేద్కర్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సంఘానికి జాతీయ అధ్యక్షులుగా డాక్టర్ బైరి నరేష్ ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆంధ్రా, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో కలిపి ఈ సంఘానికి స్వతహగా దాదాపు 27 జిల్లాలు, మండలాల నుండి ఈ సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. ఒక్కో జిల్లా గాను ఇన్చార్జి, అధ్యక్షులు, కార్యదర్శి, ముఖ్య నాయకులను ఒక్కరిని ఎన్నుకున్నారు. ఖమ్మం, జిల్లా నుండి జిల్లా ఇన్చార్జిగా నిరుడు.ఉదయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుజ్జ.రామకృష్ణ ను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ...పెరియార్, గోరా, జాషువా, జయగోపాల్, కత్తి పద్మారావు ల స్ఫూర్తితో ప్రతి నాస్తికుడు ఒక పెరియార్ కావాలన్నారు.



# సుద్దవాగుతండాలో కందాల దీప్తి కి ఘన స్వాగతం

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్)ః** కని పెంచినందుకు కూతురే తండ్రి కోసం ఊరు వాడ తిరుగుతుంటే.. మమ్ములందరినీ సొంత బిడ్డల్లా చూసుకుంటున్న కందాల ఉపేందర్ రెడ్డి కోసం మేమెందుకు కదలోద్దు అంటూ సుద్దవాగుతండా గ్రామస్తులు కదిలారు. గ్రామపంచాయతీలో ఆరు గణపతి విగ్రహాలకు పదివేల రూపాయలు చొప్పున 60 వేల రూపాయల విరాళంగా అందించిన ఎంఎల్ఏ కూతూరు కందాళ దీప్తికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అయ్యవారిగూడెం బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శిగా అమర్లపూడి డేవిడ్



**ఎర్రుపాలెం ,సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు , మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి యున్నం శ్రీనివాసరెడ్డి సిఫారసుతో అయ్యవారిగూడెం టిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శిగా అమర్లపూడి డేవిడ్ ను నియమించినట్లు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలియజేశారు. అయ్యావారి గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎదురు రామిరెడ్డి , మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారాయణ , జెట్టి రాజు, మంద్రు రవికుమార్ ,మంద్రు మోక్షం, కరుణాకర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

**– సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ వి ఏ డెవలపర్స్ అధినేత గరికపాటి ఆంజనేయ ప్రసాద్**



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 24(మనం న్యూస్) ః** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్ప దానం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, వి ఏ డెవలపర్స్ అధినేత ఆంజనేయ ప్రసాద్ అన్నారు. ఆదివారం ఏదులాపురం పంచాయతీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్( శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ), సూర్య నగర్( శ్రీ సూర్య నగర్ ఉత్సవ కమిటీ) లలో వినాయక విగ్రహాల వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్నదానం చేయడం శుభ పరిణామంగా పేర్కొన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని దానం చేయడం ద్వారా మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ బస్వరెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారి జూలకంటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు బానోతు రాంకోటి, ధరావత్ కృష్ణ, బ్రహ్మచారి, భాగం రంగారావు, బానోతు నరసింహ, ఉప్పల్ రెడ్డి ,గుడిగండ్ల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు దండి రంగారావు, ఓరుగంటి శేషగిరి, వెంపటి సురేందర్,దండి రాజేశ్వరి , వెంపటి రాము పాల్గొన్నారు.

## మధిర గడ్డపై గులాబీ జెండా ఎగిరేందుకు కృషి చేయాలి

**జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు**



**మధిర, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** మధిర గడ్డపై గులాబీ జెండా ఎగరేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మధిర టిఆర్ఎస్ కార్యాలయంలో బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులకు నాయకులకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మధిర కోట పై టిఆర్ఎస్ పార్టీ జెండ ఎగిరెందుకు పలు సలహాలు సూచనలు చేశారు.

# ఏన్కూరులో మదన్ లాల్ విస్తృత పర్యటన

– పరామర్శలు, ఆర్థిక సహాయం

**ఏన్కూరు, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** ఏన్కూరు మండలంలో వైరా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ విస్తృతంగా పర్యటించారు. ఆదివారం మండల పరిధిలోని ఏన్కూరు, తిమ్మారావుపేట, రాయమాదారం, ఎర్రబోడుతండా, సూర్యతండా, మర్సకుంట గ్రామాలలోని 60 కుటుంబాలను మదన్ లాల్ పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా సూర్యతండాలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మదన్ లాల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలు సందర్శించి, కమిటీ సభ్యులకు చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, రైతుబంధు మాజీ కన్వీనర్ యండ్రాతి మోహన్ రావు, సర్పంచులు భూక్య శివ, భూక్య కాంతి బాలాజీ, శ్రీను, మండల నాయకులు పొన్నం హరికృష్ణ, ముదిగొండ నాగేశ్వరరావు, నామ వెంకయ్య, పూర్ణకంటి నాగరాజు, మామిళ్ళ నరసింహారావు, అజ్మీరా రైలు, నరసింహారావు, వంశీ, శంకర్, వేణు,



పద్మ, నజీర్, కొనకంచి వెంకటేశ్వరరావు, భోగినబోయిన వెంకటేశ్వర్లు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, ఇసనపల్లి కృష్ణ, కోలా గోపి రాంమ్మూర్తి, మేడ వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, కృష్ణ, నాగేశ్వరరావు, లక్ష్మణ్, ఆలియా, ముని, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నాగుపల్లి విద్యార్థిని ఏసూరి సాయి నవీనకు అక్షరయాన్ పురస్కారం

**దమ్మపేట, సెప్టెంబర్ 24(మనం న్యూస్) :** దమ్మపేట మండలంలోని నాగుపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏసూరి సాయి నవీన అక్షరయాన్ పురస్కారానికి ఎంపికయ్యింది. అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం సాహిత్యంలో వివిధ విభాగాల్లో ఇచ్చే ఈ పురస్కారం 2023 బాల రచయితల బాలికల విభాగంలో ఏసూరి సాయి నవీనను ఎంపిక చేశారు. ఈ నెల 23న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదులో నేటి నిజం పత్రికా సంపాదకులు బైసా దేవదాసు, వారి సతీమణి, అక్షరయాన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాశేఖర్ , అయినంపూడి శ్రీలక్ష్మి , వివిధ జిల్లాల అక్షరయాన్ మహిళా ప్రతినిధులు ప్రముఖుల సమక్షంలో 2116 నగదు బహుమతి, జ్ఞాపిక, శాలువాతో విద్యార్థిని ని సత్కరించారు. తమ పాఠశాల విద్యార్థిని సాయి నవీనకు ఈ



పురస్కారం లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు .తెలుగు భాషోపాధ్యాయిని పురిమళ్ల సునంద గారి ప్రోత్సాహం మరువలేనిది అన్నారు. సహ ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, పాషా,జి. వెంకటేశ్వర్లు,పద్మజా దేవి, పార్థసారథి, జగన్మోహన్ రెడ్డి,కె శ్రీనివాస్,సి హెచ్ శ్రీనివాస్, ముజాహిద్, జావీద్ , జబ్బర్ లాల్, కోటేశ్వరరావు,దేవకి గార్లు ,గ్రామ సర్పంచ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పాఠశాల విద్యార్థి బృందం సాయి నవీనకు అభినందనలు తెలియజేశారు.

# సిపిఐఎంఎల్ ప్రజాపందా పార్టీ నాయకుడు కొండా చరణ్ అరెస్ట్

**కరపత్రాలు,పేలుడు పదార్థాలను తెస్తుండగా పట్టుకున్నట్లు పోలీసలు సమాచారం.**
**పోలీస్‌ల అక్రమ కేసు, అరెస్ట్ ను ఖండిస్తున్నాం. ప్రజాపంథా పార్టీ**

**చర్ల, సెప్టెంబర్ 24 (మనం న్యూస్ ):** నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులను కలిసి వారి వద్ద నుండి కరపత్రాలు, బ్యానర్లు, పేలుడు పదార్థాలను తీసుకొని వస్తున్న సిపిఐ ఎంఎల్ ( ప్రజా పంథా) డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు చర్ల సిఐ బి రాజగోపాల్ తెలిపారు. ఆదివారం ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన కొండా చరణ్ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులను కలిసి మావోయిస్టు పార్టీ అందజేసిన కరపత్రాలు, బ్యానర్, పేలుడు పదార్థాలు తీసుకొని వస్తుండగా చింతకుప్ప అటవీ ప్రాంతంలో అదుపులోకి తీసుకొని, రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు, మావోం యిస్టు పార్టీకి ఎవరైనా సహకరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



**అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్**

చరణ్ పై చర్ల పోలీస్ ల అక్రమ కేసు,అరెస్ట్ ను ఖండిస్తున్నామని అసలు కొండ చరణ్ అనే వ్యక్తి గురించి పూర్తిగా పోలీలు తెలుసుకోవాలని ప్రజాపంథా నాయకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. గొత్తికోయల సమస్య లపై భద్రాచలంలో సిపిఐఎంల్ ప్రజాపందా పార్టీ సోమవారం భారీ ప్రదర్శన తలపెట్టిందని, ఆ కార్యక్రమంపై ముద్రించిన కరపత్రాలను పంచుతూ, ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్న చరణ్ ను చర్ల మండలం పోలీసులు అరెస్ట్ చేసి, కావాలని బాంబులు, ఏదో వస్తువులు పోలీస్ లే తెచ్చిపెట్టి మావోయిస్ట్ అని అబద్ధపు కేసు నమోదు చేసి జైల్ కు పంపించారని పార్టీ నాయకులు తెలియజేశారు.

# భూపతి రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ప్రముఖుల నివాళి

**భద్రాచలం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్ ):** పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర సమరయోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ కార్యవర్గ సభ్యులు భీమపాక భూపతి రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై నివాళుల ర్పించారు. భీమపాక భూపతి రావు కుమారుడు హైకోర్టు న్యాయమూర్తి నగేష్ ఆధ్వర్యంలో స్థానిక కేకే ఫంక్షన్ హాల్ జరిగిన కార్యక్రమానికి ఎంఎల్ఏ పొదెం వీరయ్య హాజరై భూపతిరావు చిత్రపటానికి నివాళుల ర్పించారు. హైకోర్టు న్యాయమూర్తి వేణుగోపాలరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, భద్రాచలం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రముఖులు హాజరయ్యారు.




భూపతిరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## గణేష్ మండపాలను సందర్శించిన కందాళ దీప్తి



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24(మనం న్యూస్) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాలను ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి కూతురు దీప్తి ఆదివారం సందర్శించారు. లక్ష్మీదేవిపల్లి తండా,రఘునాథపాలేం,మంగలిబండ తండా,ఏనుకుంట తండా,సుద్ధవాగు తండా,సోలిపురం గ్రామాల్లోని గణేష్ మండపాలను సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ వారికి విరాళాలు అందించారు. దీప్తి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఎంపీపీ బోడ మంగీలాల్ సర్పంచులు అలవాగ్ జ్యోతి శ్రీనివాస్ బానోత్ శ్రీనివాస్ వీరబోయిన మౌనిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శ్రీ అభయ టౌన్‌షిప్‌లో కుంకుమ పూజ



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** శ్రీ అభయటౌన్షిప్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం రూరల్ మండలం ఎంపీపీ బెల్లం ఉమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుంకుమ పూజ దాత గంగవాత్ పార్వతి – భాస్కర్, అన్నదాన దాత కామబత్తుల దుర్గ – వెంకటేష్‌కు శ్రీ అభయ టౌన్షిప్ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేష్ ,రవికుమార్ ,శ్రీదర్ సైదా,శివ, రవీందర్ రెడ్డి,శ్రీదర్, శ్రీకాంత్, తీర్థచారి, వెంకట్, శ్రవణ్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే అభయ టౌన్షిప్ యూత్ సభ్యులు పిట్టల నిఖిల్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## సర్పంచ్ నామ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24(మనం న్యూస్):** మండలంలోని పిండిప్రోలు గ్రామ సర్పంచ్ నామ ప్రసాద్ తల్లి వెంకటరావమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి హాజరై నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఇటీవల పాపాయి గూడెం గ్రామంలో కరెంట్ షాక్ తో మరణించిన పిడియాల సీతారాములు కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు తిరుమలయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, పరికిపల్లి శేఖర్ తాత రవీందర్ పసలాది ముత్తయ్య చామకూరి శరత్ పప్పుల తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ ముసుగులో భూకబ్జాలు

– కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె వి రంగాకిరణ్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి) :** మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో దాదాపుగా రెండు నుంచి నాలుగు కోట్ల విలువచేసే రెండు వేల గజాల ప్రభుత్వ స్థలాన్ని స్థానిక మున్సిపాలిటీలోని కీలక వ్యక్తులు ఆక్రమించుకున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి రంగా కిరణ్ ఆరోపించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి పాత కొత్తగూడెంలో అక్రమంగా ఆక్రమించుకున్న స్థలాన్ని ఆదివారం క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పేదల ఇంటి స్థలాల గురించి గతంలో చదును చేసిన 30 ఎకరాల స్థలానికి చుట్టూ ప్రహరీనీ నిర్మించారని, ఎవరూ గుర్తుపట్టకుండా స్థానిక కౌన్సిలర్లు ప్రస్తుతం ఉన్న ప్రహరీ మాదిరిగానే మరో ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టారని, ఈ విషయంపై స్థానికులు తహసీల్దారుకు సమాచారం ఇవ్వడంతో, ఆయన హుటాహుటిన వచ్చి ఆ ప్రహరీ నిర్మాణాన్ని తొలగించారని తెలిపారు. ఈ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని, అలాగే కబ్జాకు ఎవరైతే పాల్పడ్డారో వారిపై పీడి ఆక్ట్, ల్యాండ్ గ్రాబింగ్, కేసులు పోలీసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో గల 2 వేల గజాలు కబ్జాకు గురైన అధికారులు ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తుండడం దురదృష్టకరమని, ఈ స్థలాన్ని పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండలాధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెరువు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రుద్రంపూర్ లో ఘనంగా ఐలమ్మ 38వ వర్ధంతి




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి) :** రుద్రంపూర్ లో రజక వృత్తిదారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కంచల శ్రీనివాస్ శేఖర్, సమ్మయ్యల ఆధ్వర్యంలో ఐలమ్మ 38వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ రాంబాబు చిటికెన ముసలయ్య మాట్లాడుతూ, ఆనాడు చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తి కోసం వెట్టి (బానిస) చాకిరి విముక్తి కోసం, అణగారిన జనాల కోసం విప్లవ మార్గం ఎంచుకున్నదని ఆ మార్గం ద్వారానే పీడిత జనాల బానిసత్వాన్ని పోగొట్టడానికి బీసీ సామాజిక అన్ని కులాలను ఏకం చేసి భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరీ విముక్తి కోసం పోరాటాలు జరిపించి ఆనాటి దేశముక్కులను తరిమి కొట్టిందని ఆమె ఆధ్వర్యంలో పది లక్షల ఎకరాల భూమి పంపకం జరిగిందని ఆ పోరాటంలో సుమారు 4 వేల మంది అమరులయ్యారని, వారిని యాదిలో పెట్టుకోవడానికి ఈరోజు చాకలి ఐలమ్మ వర్ధంతి జరుపుతున్నామని అన్నారు. అంతేకాకుండా ఇప్పుడు రజకులపై పెత్తందారు కులాలు అనేక దౌర్జన్యాలు చేస్తున్నారని, వాటి రక్షణగా రానున్న కాలంలో రజకులకు రక్షణ చట్టం చేయాలని, రజకులకు పది లక్షల రజక బంధు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి రజకుడికి పెన్షన్ ఇవ్వాలని , ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న క్యాటగిరి 2 ఉచిత విద్యుత్ క్యాటగిరి 4 గా మార్చాలని. రజకులు చేసే పని రజకుల కేటాయించాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యాలయాలు, దేవాలయాలు హాస్పటల్లో వారి పని వారికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాగుల రాజయ్య, రాము ధర్మవరపు సదానందం, గుడి కందుల తెల్లబాయి, కోలిపాక కొమరమ్మ, కుమ్మరి కుంట్ల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి శంకర్, కొత్తపల్లి రాజ్ కుమార్, దేవరకొండ లక్ష్మయ్య, పొన్నాల కనకయ్య పాల్గొన్నారు.

# 30న కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి: తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** 30న భద్రాచలంలో జరిగే కేటిఆర్ పర్యటనను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ క్రోఆరు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 30న జరిగే కార్యక్రమానికి అందరూ హాజరై పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ నియోజకవర్గ ఇన్చార్జి మానే రామకృష్ణ, మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు , మండల ప్రధాన కార్యదర్శి కొండిచెట్టి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, చింతాడు చిట్టిబాబు, ఎండి నవాబు, రత్నం రజినీకాంత్, జాయింట్ సెక్రెటరీ బంబోతుల రాజీవ్, యూత్ డివిజన్ అధ్యక్షులు మల్లెల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదానం



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల గౌతమిపురం కాలనీ నందు 25వ నవరాత్రి ఉత్సవాల లో భాగంగా వినాయకుడుకి ఆదివారం నాడు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం దిగ్విజయంగా జరిపారు.బూర్గంపహాడ్ నందు పదుల కొద్ది విగ్రహాలు నెలకొన్నా ముదిరాజ్ సగం వారు నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలకు పెట్టింది పేరు. 25 సంవత్సరాలుగా జరుపుతున్న ఈ గణపతి ఉత్సవాలను ముదిరాజ్ యూత్ కమిటీ సభ్యులు ఇంకా కాలనీవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ గౌతమిపురం నందు నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాల కమిటీ గోనెల చిన వెంకటేశ్వర్లు, గోనెల రవి కుమార్, గోనెల సతీష్ కుమార్(మనం రిపోర్టర్), మేకల సతీష్, కన్నెబోయిన సతీష్, పుట్టి ప్రసాద్, బజన సుదర్శన్, బజన జగదీష్, మేకల సారధి, నీరుడు వెంకటేశ్, వీర్ల అబ్బయ్య, బజన శ్రీను, కంకణాలు ప్రవీణ్, మేకల ప్రకాష్, బజన సారధి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా మా ఇంటి గణేష్ నిమజ్జనం



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వగృహంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత రామ కొండ రెడ్డి దంపతులు, కుమార్తెలు మహాలక్ష్మి, మైథిలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలందరు సుఖ సంతోషాలతో యురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మహాలక్ష్మి మైథిలి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ స్టాఫ్, గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలతో వినాయక నిమర్జనం కార్యక్రమాన్ని పూర్తి చేసినారు.

## అన్నదానం ప్రారంభించిన మాజీ ఎంఎల్ఏ తాటి



**దమ్మపేట, సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** మండలంలోని నాచారం గ్రామంలో జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కమిటీ సభ్యులు తాటిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జల్లిపల్లి కిషోర్, జల్లిపల్లి పుల్లయ్య ,యమర్తి సత్యనారాయణ , తోట సురేష్ , తోట మొరళి , శ్రీనివాసరావు , బడే సాయి , గురాల కృష్ణ రావు కామినేని శ్యాంబాబు , నెల్లూరి శ్రీనివాసరావు ,జల్లిపల్లి రామకృష్ణ ,కామినేని చంద్రశేఖర్ ,కందుకూరి చెన్నారావు ,రాంబాబు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లోను ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ఆదివాసీ బిడ్డలు



**దమ్మపేట, సెప్టెంబర్ 24(మనం న్యూస్):**

విద్యతో పాటు క్రీడల్లోనూ ఆదివాసీ బిడ్డలు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు అభినందించారు. అండర్ – 15 సబ్ జూనియర్ నేషనల్ మిక్స్ డబుల్స్ జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ లో 3వ స్థానం సాధించిన దమ్మపేట (మండలం), దురదపాడు గ్రామానికి చెందిన కుర్సం మోహన్ కృష్ణని, తెలంగాణ స్టేట్ షటిల్ బ్యాడ్మింటన్ లో ప్రథమ బహుమతి సాధించిన కుర్సం పార్థ సారథిని ఎంఎల్ఏ అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తరుపున అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (మనంప్రతినిధి) :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా సెక్రెటరీ వాసర్ల నాగమణి ఆధ్వర్యంలో దిశా ప్రొటెక్షన్ వెల్పర్ ఫౌండేషన్ నూతన జిల్లా కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మరియు దిశ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి సీతాకుమారి, ఎమ్మెల్యే వనమా చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం దిశ ఫౌండేషన్ జిల్లా సెక్రెటరీ వాసర్ల నాగమణి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మహిళల పై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు మహిళలు అందరూ ఒక్కటై దిశ గా ఏర్పటై కార్యాలయానికి ప్రారంభించడం చాలా సంతోషకరమని అన్నారు. తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నా దగ్గరికి రావచ్చని వివరించారు. జిల్లా సెక్రెటరీ వాసర్ల నాగమణి మాట్లాడుతూ, దేశంలో మహిళలపై జరుగు తున్న ఆకృత్యాలకు, దాడులకు అడ్డుకట్ట వేయాలనే సదుద్దేశ్యంతో తాము దిశగా ముందుకు పోతున్నా మని అన్నారు. జిల్లాలో మహిళలకు ఎలాంటి అన్యాయం జరిగిన దాడులు జరిగిన మేము అండగా వుండి బాధితులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని అన్నారు. మహిళలు ఎవరికీ ఏ అన్యాయం జరికైనా తమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. దిశ కమిటీ వారు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు.దిశ దిశ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ, దేశంలో రాష్టం లో మహిళలకు భద్రత కరువైందని అన్నారు. మహిళల భద్రత కోసం ఎన్ని చట్టాలు వచ్చినప్పటికి భద్రత లేకుండా పోయిందని అన్నారు. దేశంలో రాష్టం లో ఏదో ఒక చోట మహిళలపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. దిశ ఫౌండేషన్ రాష్ట్రా కార్యదర్శి సీతా కుమారి మాట్లాడుతూ, కొత్తగూడెం జిల్లాకేంద్రంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరం అని అన్నారు. మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగేంత వరకు మా దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వారికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తారని అన్నారు.ఈకార్యక్రమంలో దిశ వెల్ఫేర్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి సీతా కుమారి, జిల్లా జిల్లా అధ్యక్షులు అన్నపూర్ణమ్మ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పూజల లక్ష్మి, జిల్లా జాయింట్ సెక్రెటరీ మాసు జాయ్ క్రిస్టల్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రెటరీ బట్టు మంజుల,బొల్లం అరుణ టౌన్ ప్రెసిడెంట్, దిశ సభ్యులు అధికారులు, వార్డ్ కౌన్సిలర్లు, డాక్టర్లు, మరియు లాయర్లు తదితరులు పాల్గొన్నారు.



# పోరు తెలంగాణకు ఆ గొంతుకే ఆయుధం

- గద్దర్, జహీర్ అలీఖాన్కు సాంస్కృతిక నివాళులర్పించిన కవులు, కళాకారులు
- పీడిత, తాడిత, అణగారిన వర్గాలకు గద్దర్ ఆట..పాట ఒక భరోసా
- స్మారక స్ఫూర్తి సదస్సులో వక్తలు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి):** బతికున్నంతకాలం తన పాట ఆటను ఆయుధంగా మలిచి సమాజంలోని పీడిత, తాడిత, అణగారిన వర్గాలకు అందించి పోరాడే తత్వాన్ని నేర్పిన గద్దర్ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, ప్రజాస్వామ్య విలువల ప్రతిష్టాపన లక్ష్యంగా తన తుదిశ్వాస వరకు పోరాడిన జహీర్ అలీఖాన్ అమరుడని, వీరి మరణం తెలంగాణలోని ప్రతి మానవ హృదయాన్ని తీవ్రంగా కలిచివేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఎం రాష్ట్ర నాయకులు రాములు, కాంగ్రెస్ నాయకులు పోట్ల నాగేశ్వర్ రావు, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వర రావు,అవునూరు మధు, సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య, రచయిత జయరాజ్, గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల అన్నారు. గద్దర్ అమరత్వం, జహీర్ లౌకికత్వంపై ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్లో ఆదివారం ఏర్పాటు చేసిన స్మారక స్ఫూర్తి సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేద ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకై గద్దర్ ముందుకు నడిచారని, నాటి నైజాం పోరాటం నుండి తెలంగాణ పోరాటం వరకు దొరగడీల పాలన పోవాలని, ప్రజల మాటలనే పాటలుగా అల్లి ప్రజలను చైతన్యం చేశారని, ఎక్కడ అన్యాయం జరితే అక్కడ నేను ఉన్నా అంటూ ప్రజలపక్షా ప్రభుత్వాన్ని ప్రశ్నించేవడన్నారు. జన చైతన్యం కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం చివరి స్వాస వరకు పోరాటం చేసిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని పేర్కొన్నారు. గొంగలి, గజ్జలు, ఎర్ర తువ్వాలు, చేతి కర్ర కనిపించే గద్దర్ సాంస్కృతిక విప్లవానికి ఐకాన్ గా నిలిచాడన్నారు. ఏ మతమైనా ప్రజాస్వామ్య రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించకూడదని, రాజ్యాంగ స్ఫూర్తితో లౌకిక విధానాన్ని కొనసాగించాలని కోరుకున్న సియాసత్ ఉర్దూ పత్రిక మేనేజింగ్ ఎడిటర్, విద్యావేత్త జహీర్ అలీఖాన్ మరణం బాధాకరమని, గద్దర్ అంతిమయాత్రలో పాల్గొంటూ ప్రాణాలొదలడం వారి మధ్య ఉన్న బంధానాన్ని స్పష్టం చేస్తోందన్నారు. మతాన్ని, రాజకీయాలకు అంటగట్టి లబ్ది పొందే హిందూ, ముస్లీం మతోన్మాదాన్ని వ్యతిరేకించిన లౌకిక, ప్రజాస్వామ్య వాది జహీర్ అలీఖాన్ అని అన్నారు. యస్ పాల్, బల్లేపల్లి మోహన్, మిట్టపల్లి సురేందర్ బృందాలు సాంస్కృతిక నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, నిర్వాహక కమిటీ కన్వీనర్ జెబి శౌరి, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో కార్మిక సంఘాల నాయకులు గొల్లపల్లి దయానంద్, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ముద్ద బిక్షం, ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు కూసపాటి శ్రీనివాస్, బందెల నర్సయ్య, డాక్టర్ రమేష్ బాబు, మరపాక రమేష్, ఎస్సి-ఎస్టీ నాయకులు కాల్వ దేవదాస్, టివిపిఎస్ నాయకులు జి.సతీష్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు కల్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్ కుమార్, సుగుణారావు, సలిగంటి శ్రీనివాస్, కే. రత్న కుమారి,,మైనార్టీ మహిళా నాయకురాలు ఫర్వీన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ బాయ్ పున్నంచంద్ ను సన్మానించిన స్థానికులు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గత 50 ఏళ్లుగా పేపర్ బాయ్ పనిచేస్తున్నడి పున్నంచంద్ ను స్థానికులు సన్మానించారు. వేకువజామున లేచి పేపర్ పంచుతూ ప్రజల మన్ననలు పొందుతూ తన కర్తవ్యం గా సేవలందిస్తున్నారు. సూర్యోదయానికి ముందే పేపర్ బాయ్స్ గుమ్మం ముందుకు పేపర్ తీసుకువస్తారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో పేపర్స్ బాయ్స్ డే ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ప్రభుత్వాలు పత్రికా యాజమాన్యాలు పేపర్ బాయ్స్ ని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో సం పా క నరసింహారావు పాల్వాయి అనిల్ పుట్టి ప్రసాద్ కన్నబోయిన సతీష్ డాక్టర్ మహేష్, రవిచంద్ర గోనెల సతీష్ కుమార్ (మనం రిపోర్టర్) కన్నబోయిన నరేష్ గోనెల రవి కన్నబోయిన సారధి తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్లీ పోలీస్ నిర్వచనం ఎస్సై షహీనా...



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 24( మనం న్యూస్ ):** మండలంలో లా అండ్ ఆర్డర్ ను , నియంత్రిస్తూ మండల ప్రజలతో స్నేహభావంతో ఉంటూ, ఫ్రెండ్లీ పోలీస్ గా ఎస్ఐ షహీన విధులు నిర్వర్తిస్తున్నారు. ఆదివారం రాజాపురం గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎస్సీ కాలనీలో వినాయక విగ్రహానికి పూజలు చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మండల ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ గా ఉంటూ, విధులు పట్ల సమన్వయం చేస్తున్నామని, లా అండ్ ఆర్డర్ ని నియంత్రిస్తూ, ఎప్పటికప్పుడు గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాలు జరక్కుండా చూస్తున్నామని అన్నారు. గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, అప్పుడు నేరాలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వేముల వెంకటేశ్వరరావు, గొల్లపల్లి మహేష్, బల్లెపోగు శ్రీనాథ్, నారపోగు సాయి, సిరికొండ రవిచంద్ర, కాకటి నాగేంద్రబాబు, గొల్లపల్లి రాంబాబు, బల్లెపోగు వెంకన్న, సీతారాములు, నారా బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ మార్కెట్ సెంటర్ లో చిన్నారులచే సరస్వతి పూజలు



**భద్రాచలం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలోని నెహ్రూ మార్కెట్ సెంటర్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయి. ఆదివారం నాడు ఉత్సవంలో భాగంగా చిన్నారుల చే సరస్వతి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గణనాధుని సన్నిధిలో సరస్వతి పూజలో పాల్గొనేందుకు చిన్నారు లు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సరస్వతి మాతకు కుంకుమార్చన చేశారు. చిన్నారుల కార్యక్రమం సందర్భంగా గణపతి మండపంలో ఇస్రో చంద్రయాన్ 3 రాకెట్ లాంచర్ను ఏర్పాటు చేశారు. సరస్వతీ పూజ అనంతరం రాకెట్ లాంచర్ వద్ద ఉన్న వినాయకుడి విగ్రహానికి చిన్నారులు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి చిన్నారులు నృత్య ప్రదర్శన కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భద్రాచలం నెహ్రూ సెంటర్ గణపతి కమిటీ కమిటీ సభ్యులు కంభంపాటి సురేష్ నేతృత్వంలో జరిగిన హోమంలో బాఫ్నా సంజయ్, సుమలత దంపతులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంగన్వాడి సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**...అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి సిపిఎం జిల్లా కార్యాలయంలో తెలంగాణ అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ, అంగన్ వాడి సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ 26 వేల రూపాయిలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, మిని అంగన్ వాడిలను మెయిన్ టీచర్స్ గా గుర్తించాలని,14 రోజుల నుండి సమ్మె చేస్తున్న పట్టించుకోని కేసీఆర్ ప్రభుత్వ పతనానికి కారణం కాబోతుందని రాబోవు రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్ వాడిలను పర్మినెంట్ అయ్యేలా కృషి చేస్తామని ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని అడ్డంకులెదురైనా...కాంగ్రెస్‌ను వీడలేదు..

**–జలగం ప్రసాదరావు రాజకీయ గురువు**
**–సత్తుపల్లి సీటు ఎవరికొచ్చినా గెలుపు కోసం పని చేస్తా**
**– సీనియర్ కాంగ్రెస్ నాయకులు మంగపతి**



**కల్లూరు సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** సుదీర్ఘమైన విరామం తర్వాత రాజకీయంగా మళ్లీ నూతన అడుగులు వేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరపల్లి మంగపతి. 55 సంవత్సరాలు కాంగ్రెస్ కు సుదీర్ఘమైన సేవలు అందించిన మంగపతి అనూహ్యంగా రాజకీయాలకు ఎందుకు దూరంగా ఉన్నారు? ప్రస్తుతం మరల రాజకీయాల వైపు ఆసక్తి చూపడానికి కారణం ఏంటి? 55 సంవత్సరాలలో రాజకీయంగా ఆయన చేసిన సేవలు ఏంటి?ఆయన ఎదుర్కొన్న సమస్యలు ఏమిటి? మరెన్నో ఆసక్తికరమైన విషయాలు ఆయన మాటల్లోనే విందాం....

**సుదీర్ఘంగా కాంగ్రెస్ కు సేవలందించిన మీకు ఆ పార్టీపై ఎందుకంత అభిమానం?**

మా తండ్రి గారైన దేవరపల్లి గోపయ్య కాంగ్రెస్ పార్టీ అభిమాని కావడం, దీంతో కుటుంబం మొత్తం కాంగ్రెస్ లో ఉండడం ఆ తర్వాత పార్టీ విధివిధానాలు తెలుసుకొని నచ్చటంతో చాలా కాలం కాంగ్రెస్ లోనే కొనసాగాను.

**మీరు రాజకీయం చేసే సమయంలో లింగాలలో బలమైన పార్టీగా కమ్యూనిజం ఉండేది. ఆ పార్టీకి దీటుగా ఎలా పనిచేశారు?**

కమ్యూనిజాన్ని ఎదుర్కోవటం అంత ఆషామాషీ కాదు. కానీ నమ్ముకున్న కార్యకర్తల కోసం నా అనుచరుల కోసం కమ్యూనిజంపై నిరంతరం పోరాటం జరుగుతూనే ఉండేది. లింగాలలో గొడవలు ఎక్కువగానే జరుగుతూ ఉండేవి. గ్రామంలో 144 సెక్షన్ విధించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఇంట్లో ఉండే పరిస్థితి లేదు. గొడవల కారణంగా పొలాల్లో తలదాచుకుంటే నా భార్య లక్ష్మి రహస్యంగా భోజనాలు అందించేవారు. గొడవలు సద్దుమణిగేంతవరకు పొలాల్లోనే ఉండేవాళ్ళం. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా పార్టీని వీడ లేదు. పార్టీకి, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న. ఇప్పటికీ కూడా.

**144 సెక్షన్ స్థాయిలో గొడవలు జరిగాయంటే ఖచ్చితంగా మీ పై కేసులు అయ్యే ఉండాలి. అలా మీ మీద ఏమైనా కేసులయ్యాయా?**

చాలా కేసులు అయ్యాయి. కోర్టుకి వెళ్లే కేసులైతే 10 ఉన్నాయి. పిట్టి కేసులైయితే లెక్కేలేదు. ఒకానొక సందర్భంలో నాపై రౌడీ షీటర్ అయ్యే పరిస్థితి నెలకొంది. అలాంటి ఒత్తుడులను తట్టుకొని మరి పార్టీ కోసం పనిచేశా.

**కోర్టులు, కేసులంటే డబ్బుతో కూడుకున్న వ్యవహారం ఎలా తట్టుకోగలిగారు?**

నేను పాల వ్యాపారం చేసేవాడిని. అంతే కాకుండా అప్పట్లో మండలంలోని రేషన్ డీలర్ గా కూడా పనిచేశా.. ఒక లీటర్ పది రూపాయలకు పోసి వచ్చిన డబ్బులను రాజకీయానికి ఖర్చు చేసేవాడిని. రేషన్ డీలర్ గా వచ్చిన డబ్బులను సైతం కోర్టులు, కేసులకు ఉపయోగించేవాడిని. నెలకి కనీసం పది సార్లు సత్తుపల్లి కోర్టుకు వెళ్లాల్సివచ్చేది. నాతో పాటు పదిమందికి పైగా ఉండడంతో సత్తుపల్లి కోర్టుకి సైకిల్ పై వెళ్లేవాళ్లం.

**మీ పై కేసులు అయినప్పుడు పార్టీ నుంచి ఎటువంటి సపోర్టు ఉండేది? మీకు సపోర్ట్ చేసిన నాయకులు ఎవరు?**

ఎందుకు లేరు. ఉన్నారు. మంగపతి అంటే జలగం ప్రసాదరావు ముఖ్య అనుచరుడు అనేది మండలంలో అందరికీ తెలిసిన విషయమే. కమ్యూనిస్టుల పొత్తుతో టిడిపి అధికారంలో ఉంది. అప్పుడు నాపై పెట్టిన కేసులన్నిటిని జలగం ప్రసాదరావు అధికారులతో మాట్లాడి విడిపించేవారు. తను నమ్ముకున్న నాయకులకు గానీ, కార్యకర్తలకు గాని అన్యాయం జరిగితే దగ్గరుండి మరి పరిష్కరించేవాడు. అందుకే ఆయన అధికారంలో ఉన్న లేకపోయినా ఆయన అనుచరులు ఇప్పటికీ గ్రామాల్లో ఉన్నారు.

**నిరంతరం కోర్టులు, కేసులంటూ తిరిగే మీరు కుటుంబ బాధ్యతలు ఎలా ఉండేవి? కుటుంబ సభ్యులు మీకు సహకరించేవారా?**

నా భార్య నేను చేసే ప్రతి పనిలో తోడుగా ఉండేది. కేసులైనప్పుడు కూడా అండగా ఉంది. ఆమె కుటుంబ వ్యవహారాలను చక్కదిద్దుకోనేది. మా పిల్లలు నేనేంటో నా మనసెంటో తెలుసు కాబట్టి అన్నివేళలా నాకు సహకారంగానే ఉన్నారు.

**పార్టీ కోసం పనిచేసుకుంటూనే పిల్లల భవిష్యత్తును ఎలా చక్కదిద్దారు?**

ఏ పని చేస్తున్నా పిల్లల భవిష్యత్తుపై మాత్రం ప్రత్యేక దృష్టి ఉండేది. లింగాలలో మొట్టమొదటి విమానం ఎక్కింది మా అబ్బాయి కిరణ్ కుమారే. 2004 జనవరి 4న ఆస్ట్రేలియా పంపించాను. అమ్మాయిని ఏన్కూరు లో ఉన్నతమైన కుటుంబంలో ఇచ్చి వివాహం చేశాను. అన్ని రకాలుగా మా పిల్లలు ఉన్నతంగానే ఉన్నారు.

**అబ్బాయిని ఆస్ట్రేలియా పంపించడానికి పైసలెక్కడివి?**

అప్పట్లో లింగాలలో పాడి పరిశ్రమ, పాల వ్యాపారాన్ని ప్రారంభించాము. 2004 లోనే పాడి గృహ పరిశ్రమ ఆదర్శ రైతుగా జిల్లాలోని అప్పటి వ్యవసాయశాఖ మంత్రి రఘువీరారెడ్డి చేతులు మీదుగా 70వేల నగదు తో పాటు సన్మానంతో పాటు ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తో ప్రత్యేక ప్రశంసలు అందుకున్నాను. సేవలలో నా భార్య లక్ష్మి కృషి మరువలేనిది. వ్యాపారంపై వచ్చిన డబ్బు స్థిరాస్తిని కొంత అమ్మి పిల్లల భవిష్యత్తు సక్రమంగా ఉండాలని ఆస్ట్రేలియా పంపించాను.

**జలగం అనుచరులుగా పేరున్నప్పటికీ స్థానిక గురువులేవరైనా ఉన్నారా?**

నాకంటే ముందే రాజకీయాల్లో కొనసాగుతూ అపార అనుభవం కలిగిన పెద్దలు ఉన్నారు. నిజం చెప్పాలంటే వారు నా గురువులే. లక్కినేని సత్యం, రాయ గురవయ్య, పసుమర్తి రాఘవరావు, ఏపూరి కామేశ్వరరావు, పొనుగుమాటి వీరయ్య, బూదాటి నర్సిరెడ్డి, వల్లభనేని గాంధీ, వల్లభనేని భాస్కరరావు, తోటకూర శేషగిరిరావు, దేవవరపు సుబ్బయ్య మరి కొంతమంది ఉన్నారు.

**మీతో పాటు పని చేసి సహకరించిన నాయకులు ఎవరైనా ఉన్నారా?**

పార్టీ పరంగా ప్రతి ఒక్కరూ సహకరించినవాళ్లే. కాకపోతే ఆర్థిక ఇబ్బందుల కారణంగా అన్నివేళలా కొంతమంది రాకపోవచ్చు. లింగాలలో నా రాజకీయ గురువు ఏపూరి కామేశ్వరరావు వెన్నంటే ఉండేవాడు. మట్టూరు సూరయ్య, మునిగంటి అప్పయ్య ,మేకల బిక్షం తో పాటు కొంతమంది కలిసి ఉండేవాళ్ళం. ఇన్నేళ్ల రాజకీయంలో గ్రామానికి గాని, ప్రజలకు గాని చేసిన సేవలు అప్పట్లో నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు. ఆ ఇంటి నిర్మాణానికి కావలసిన ఇటుకలు, ఇసుక, మట్టిని సొంత ట్రాక్టర్ తో తోలీ నా వంతు సహాయం చేసేవాడ్ని, మా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, చెక్ డ్యాం లు జలగం ప్రసాద్ రావు సహకారంతోనే చేశాను. ఎవరికైనా అస్వస్థత చేసి హైదరాబాదు వెళ్లాల్సి వస్తే ఆయన సహాయం తోనే నీమ్స్ హాస్పిటల్ కి తీసుకెళ్లి పరిస్థితిని బట్టి రెండు మూడు రోజులు ఉండి వైద్యం చేయించేవాడిని.

**ఇప్పటికీ జలగం ప్రసాద రావు తోనే ఉంటున్నారా?**

ఆయనంటే అభిమానం, గౌరవం. నేను ఉన్నంతవరకు ఆ రెండు ఎప్పటికీ చెక్కుచెదరనివ్వను.

**2018 అసెంబ్లీ ఎన్నికలలో జలగం ప్రసాదరావు బిఆర్ఎస్ లోకి వెళ్లారు. ఆయనతో పాటు మీరు వెళ్ళారా?**

వెళ్లలేదు. ఎందుకో వెళ్లాలనిపించలేదు. మా గురువు జలగం ప్రసాదరావు అడిగారు. కానీ ఆయన మనసును నొప్పించకుండా ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉందామనుకుంటున్ననని చెప్పాను. ఆ తర్వాత ఐదు సంవత్సరాలు వ్యవసాయం చేసుకుంటూ ఉన్నాను.

**మరల రాజకీయంపై దృష్టి పెట్టడానికి కారణం ఏంటి?**

మారుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా నాతో పని చేసిన నాయకులు మా గురువులు ప్రోత్సహించడంతో పిల్లల బాధ్యతలు కూడా తీరిపోవడంతో మిగిలిన జీవితం ప్రజలతో ఉండి ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని వచ్చాను.

**ప్రస్తుతం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా నలుగురు పోటీలో ఉన్నారు. మీరు ఎవరికి సపోర్ట్ చేస్తారు ?**

గతంలో రాజకీయాలు నీతి నియమాలతో కూడుకొని ఉండేవి. కష్టనష్టాలు వచ్చిన కట్టుబడి ఉండేవారు. కానీ ప్రస్తుతం అవసరాలకు అనుగుణంగా పార్టీలు మారుతున్నారు. నాది ఒకటే మాట.నాకు జిమ్మిక్కులు తెలియవు. నియోజకవర్గంలో ఎంత మంది పోటీలో ఉన్నా అధిష్టానం ఎవరికీ టిక్కెట్ ఇస్తే వారికే నా మద్దతు. అధిష్టానం ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం నయవంచన లేకుండా పనిచేస్తాం.

## ఆదర్శనగర్ గణపతి నవరాత్రి ఉత్సవాలలో మహాఅన్నదానం

**మణుగూరు, సెప్టెంబర్ 24 (మనం న్యూస్) :** మణుగూరు మండలం ఆదర్శనగర్ నందు నవరాత్రి ఉత్సవాలను భాగంగా శ్రీ విజయ విఘ్నేశ్వర ఆదివారం నాడు కళ్యాణం జరిపించి అనంతరం మహా అన్నదానం కార్యక్రమం దిగ్విజయంగా జరిపారు. మణుగూరు నందు వందల కొద్ది విగ్రహాలు నెలకొన్నా మణుగూరు ఆదర్శనగర్ నందు నిర్వహించే విజయ విఙ్ఞేశ్వర స్వామి వారి నవరాత్రి ఉత్సవాలకు మంచి పేరుగాంచింది. 24 సంవత్సరాలుగా జరుపుతున్న ఈ గణపతి ఉత్సవాలను ఆదర్శనగర్ కమిటీ సభ్యులు ఇంకా కాలనీవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ ఆదర్శనగర్ నందు నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాలు మణుగూరు మొత్తం ఎన్ని భారీ సెట్టింగ్తో అబ్బురపరిచే విధంగా వివిధ రకాల సెట్టింగ్స్ తో భక్తులను మహిళలను అబ్బురపరిచే విధంగా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా జరిగే ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆదర్శనగర్ ఉత్సవ కమిటీ



సభ్యులు ఎంతో ఉత్సాహంగా జరుపుతారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ కమిటీ సభ్యులు కరియావుల శ్రవణ్ కుమార్, జాగిరపు కిషోర్ కుమార్, సాధం రమణ,యస్ సాయి చరణ్, జాగిరపు చంద్రశేఖర్, బుర్ర దుర్గా ప్రసాద్, పాల శ్రీధర్,ఎస్కే స్టాలిన్, డి రాధాకృష్ణ, బి నరేష్ ఇంకా కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## వర్షిత జ్యువెలరీ మార్ట్ ఆధ్వర్యంలో వరసిద్ధివినాయక ఉత్సవాలు

**కల్లూరు, సెప్టెంబర్ 24( మనం న్యూస్):** పట్టణంలో వర్షిత జ్యువెలరీ మార్ట్ యజమాని లంక అప్పలనాయుడు స్వగృహం నందు గణనాథుని నవరాత్రుల ఉత్సవ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులను ఆకట్టుకుంటూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సిద్ధి, బుద్ధి, సమేత వరసిద్ధి వినాయక స్వామివారికి కళ్యాణ మహోత్సవ వేడుకలు, హరిహర సుత అయ్యప్ప భజన పూజ కార్యక్రమాలు ప్రత్యేకంగా చేయించిన నైవేద్యాలు భక్తిశ్రద్ధలతో కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. మహాగణపతి అనుగ్రహానికి ప్రతిరోజు లక్ష్మీ గణపతి హోమం కార్యక్రమాలు, హనుమాన్ చాలీసా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమస్త భక్తకోటి జనాలు



ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని లోక కళ్యాణార్థం పూజ కార్యక్రమలు నిర్వహిస్తున్నానని వర్షిత జువెలరీ మార్ట్ యజమాని లంక అప్పలనాయుడు, సత్యవతి దంపతులు, వారి కుమారులు హేమ వర్షిణి, అన్వేష్ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో మహాగణపతి భక్తులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల పంపిణీలో 'దొర' అహంకారం

## దొరల గడీలో ప్రజాస్వామ్యం బంది
## మహిళలను కించపరుస్తున్న బిఆర్ఎస్ నేతలు
## ప్రెస్ మీట్ లో మాట్లాడిన శిక్షణ పొందిన మహిళలు



**1పెద్దవంగర, సెప్టెంబర్ 24, (మనం న్యూస్) :** రాష్ట్రంలో ప్రజాస్వామ్యం దొరల గడీల బందీగా మిగిలిపోయిందని పెద్దవంగర మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలు వారి ఆవేదనను వ్యక్తం చేశారు. ఆదివారం రోజున మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన పదిమంది మహిళలు మండలంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ పొందారు. మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేసే క్రమంలో పదిమందిలో ఏడుగురు బీఆర్ఎస్ వాళ్లకు మిషిన్లను ఇచ్చి మిగతా ముగ్గురికి మిషన్లను ఇవ్వలేదు. దీంతో బొమ్మకల్లు గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కుట్టుమిషన్లు పొందని నిమ్మల శ్రావిక, సునీత ఎండి సలీమా మాట్లాడుతూ బొమ్మకల్లు గ్రామంలో సర్పంచ్ కేతిరెడ్డి దీపికా సోమనసింహారెడ్డి పంచినటువంటి కుట్టు మిషన్లను తన ఇంటి వద్ద ఉంచుకొని పదిమందిలో ఏడుగురికి ఇచ్చి మా ముగ్గురికి మాత్రం మీ భర్తలు కాంగ్రెస్ పార్టీలో తిరుగుతున్నారని, మీకు ఇవ్వబోమని, మీ భర్తలను తీసుకువచ్చి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుంటేనే ఇస్తామని అనడం మాకు ఎంతో ఆశ్చర్యాన్ని, బాధను కలిగించిందన్నారు. ట్రస్టు ద్వారా ఉచిత కుట్టు మిషన్ల పేరుతో మహిళలందరికీ శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు ఇవ్వడంలో ఇలా చేయడం సిగ్గుచేటని,ఇది ప్రభుత్వానికి, మంత్రి దయాకర్ రావుకు చెడు పేరు తీసుకువస్తుందని అన్నారు, అలాంటప్పుడు బిఆర్ఎస్ యువతీ యువకులకు మాత్రమే కుట్టు మిషన్ల ఉచిత శిక్షణ అని పెట్టుకోవాలి అని హెచ్చరించారు. ఏ ప్రభుత్వమైనా ఏ కార్యక్రమం చేసిన పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను తీసుకువస్తుంది, కానీ ఇక్కడ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న గ్రామ సర్పంచ్ కేతిరెడ్డి దీపికా సోమనరసింహ రెడ్డి మాత్రం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తామనడం సిగ్గుమాలిన చర్యగా భావిస్తూ, ఇది దొరల అహంకార పూరితనికి నిదర్శనమని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మా మహిళా లోకానికి ఇది తీరని అన్యాయం చేసినట్టుగా భావిస్తూ, ఇలాంటి చర్యలను మేము ఖండిస్తున్నామని అన్నారు, సోమవారం జరగబోయే జాబ్ మేళాలో కూడా ఎవరు పాల్గొన్నా యువతి యువకులకు మాత్రమే జాబులు వస్తాయని చెప్పడం వారి నీతిమాలిన రాజకీయానికి నిదర్శనమని అన్నారు. ఇలాంటివి మునుముందు చేస్తే సహించబోమని హెచ్చరించారు.

కుట్టుమిషన్లు రాని మహిళలకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు బిస్ హరికృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డబ్బును ట్రస్టు ద్వారా ఖర్చుపెట్టి వారి సొంత ఖర్చులని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. శిక్షణ పొందిన మహిళలందరికీ పార్టీల తారతమ్యం లేకుండా కుట్టు మిషన్లు ఇచ్చే బాధ్యత ట్రస్ట్ పై ఉందన్నారు. కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో మహిళలను బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లకు ఎక్కడికి పడితే అక్కడికి తీసుకువెళ్లి పార్టీ కార్యకర్తలు లాగా తయారు చేశారని, ప్రభుత్వ మీటింగ్ ల పేరుతో మహిళా సంఘం సభ్యులను విసిగించడం ఇది మీకు తగునా అని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో సీసీలు, ఏపియం, సీఏ ల భాగస్వామ్యం ఉన్నదని, వీరందరూ బిఆర్ఎస్ కండువా కప్పుకొని కార్యకర్తల్లాగా పని చేసుకోండి అని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంటి యాకయ్య, నాయకులు సైదులు, పాడిసెట్టి మధు, అశోక్, నాగరాజు, సందీప్, భద్రమ్మ, పద్మ ఎల్లమ్మ, సుభద్ర, కోమలత, మమత గ్రామ మహిళా సంఘం సభ్యులుపాల్గొన్నారు.

# కుమ్మరికుంట్లలో సిసి రోడ్ల పనులు ప్రారంభం

## –జెడ్పి వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి





**దంతాలపల్లి, సెప్టెంబర్24(మనం న్యూస్):** మండలం కుమ్మరికుంట్ల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాన్నీ ప్రారంభించిన జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ వొలాద్రి మల్లారెడ్డి, పి ఏ సి యస్ ఛైర్మెన్ సంపేట రాము పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసంనియోజకవర్గ శాసన సభ్యులు డి యస్ రెడ్యానాయక్ కృషి చేస్తున్నారని అన్నారు. అల్లం హుస్సేన్ ఇంటి వద్ద నుండి తోట నారాయణ ఇంటి వద్ద వరకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ 10 లక్షల రూపాయలు యస్ జి ఫ్ నిధులకింద తో సీసీ రోడ్డును ప్రారంభించినట్లు తెలిపారు. ఎస్సీ కాలనీలో పత్తి రాములు ఇంటి వద్ద నుండి మద్దిరాల వీరస్వామి ఇంటి వరకు నియోజక వర్గ అభివృద్ధి నిధులు 5 లక్షలు రూపాయలతో సిడిఎఫ్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. కుమ్మరకుంట్ల గ్రామంలో మొత్తం 15 లక్షల రూపాయలతో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్లం కృష్ణ అధ్యక్షతన జరుగగా, స్థానిక ఎంపీటీసీ దుబ్బాకుల వెంకన్న, ఉపసర్పంచ్ చామకూరి సత్యమ్మ వెంకన్న వార్డు మెంబర్లు బారాస గ్రామ శాఖ అధ్యక్షులు తండ రాములు,సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మద్దిరాల వీరస్వామి, భారస నాయకులు రామనర్సయ్య,భారస గ్రామ ప్రధాన కార్యదర్శి ధర్మయ్య అనంత రాములు రాచకొండ రామ్మూర్తి, యకయ్య,కృష్ణ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు మంగి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**పెద్దవంగర, సెప్టెంబర్ 24, (మనం న్యూస్):** మండలంలోని అర్సీ తండాలో శనివారం రోజున మరణించిన పానుగోతు భాష (40) కుటుంబ సభ్యులను, గంట్లకుంట గ్రామం రామోజీ తండాలో జాటోత్ తారమ్మ (70) అనారోగ్యం రీత్యా మరణించినందున పాలకుర్తి నియోజకవర్గం సభ్యురాలు ఝూన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ఆర్థిక సహాయం చేసి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి ముక్తార్ పాషా, మండల నాయకులు దుంపల శ్యామ్, రంగు మురళి, తోటకూరి శ్రీనివాస్, వెంకన్న, అనపురం శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

## జడ సత్యనారాయణ



**గార్ల సెప్టెంబర్ 24(మనం న్యూస్):–** ఉద్యమకారులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే కెసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాల గడిచిన ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించకపోవడం బాధాకరమని ఉద్యమకారుడు జడ సత్యనారాయణ అన్నారు.ఆదివారంనాడు స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారుల పరిస్థితి కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు .ఉద్యమం రోజుల్లో అటు చదువుకి దూరమై కేసుల చుట్టూ తిరుగుతూ తెలంగాణ ప్రభుత్వంలో ఉద్యమకారుల పరిస్థితి దయానియా పరిస్థితుల్లో ఉన్నదని ప్రతి ఒక్క ఉద్యమకారుడిని ప్రభుత్వ గుర్తించకపోగా ఆనాడు సమైక్యవాదులుగా ఉన్న నాయకులకు ఈనాడు తెలంగాణ నాయకుడుగా చలామణి అవుతున్నారని అన్నారు. నేడు జరగబోయే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని దీనికి ప్రజా సంఘాలు కుల సంఘాలు యువజన సంఘాలు మహిళా సంఘాలు వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారులు ,భుక్య నాగేశ్వరరావు కొమరాజు జగదీష్ ,పిల్లలమర్రి వీరస్వామి ,తోడేటి శీను గౌడ్, కోల కుమార్ గౌడ్ ,షేక్ యాకూబ్ పాషా, సాంబశివరావు ,జానీ మియా , ఇర్రి రవి తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాల్లో యువత రాణించాలి

## –గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్ ):** గ్రామంలో ఉన్న యువత ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతందని భారాస కేసముద్రం మండల నాయకులు ,గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో వినాయకుడి పంచమ రాత్రి ఉత్సవాలలో భాగంగా,వినాయక నిమజ్జనం అనంతరం ధాత చిలువేరు సమ్మయ్య గౌడ్ తో కాట్రపల్లి గ్రామానికి సంబంధించిన యువకులు సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువత మంచి మార్గంలో నడవాలని,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,ఐక్యంగా ఉండి భవిష్యత్తు రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తూ గ్రామ అభివృద్ధి లో తోడ్పడాలని కోరారు.అనంతరం దాత చిలువేరు సమ్మయ్య గౌడ్ ను యువకులందరు కలిసి శాలువా తో సన్మానించారు....

# కూలీలకు క్యారీ బ్యాగ్‌ల పంపిణీ

## ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు



**పెద్దవంగర, సెప్టెంబర్ 24, (మనం న్యూస్):** ఉపాధి హామీ కూలీలకు క్యారీ బ్యాగులను రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్. సుధాకర్ రావు పంపిణీ చేశారు. ఆదివారం రోజున మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు తన నివాసంలో ఉపాధి హామీ కూలీలకు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటుచేసిన క్యారీ బ్యాగ్, వాటర్ బాటిల్, టిఫిన్ బాక్స్ లను కూలీలకు అందించారు, ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా ఇలాంటి సేవ చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, ఉపసర్పంచ్ ఎం. శ్రీనివాస్, ఎఫ్ఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, రైతు కోఆర్డినేటర్ మల్లికార్జున చారి, వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్ధన్, నాయకులు యాకన్న, హనుమంతు, సుధాకర్, భీమేష్ పాల్గొన్నారు.

### పాలకుర్తి నియోజకవర్గ

# యువతకు జాబ్ మేళా

**80 ప్రముఖ కంపెనీలు, 14 వేలకు పైగా ఉద్యోగాలు**
**నెలకు రూ.10 వేల నుంచి రూ.30 వేలకు పైగా ప్యాకేజీలు**
**అర్హతలు, ప్రతిభను బట్టి అవకాశాలు**
**రెట్టించిన ఉత్సాహంతో తొర్రూరు జాబ్ మేళా**
**భారీగా ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు**
**విరివిగా పాల్గొనాలని నిరుద్యోగ యువతకు మంత్రి ఎర్రబెల్లి పిలుపు**



**తొర్రూరు, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు శుభవార్త! ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తుండగా, మరోవైపు పలు ప్రైవేట్ రంగ సంస్థల ద్వారా పాలకుర్తి నియోజకబర్గ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ నెల 20 వ తేదీన పాలకుర్తి లో నిర్వహించిన జాబ్ మేళా సక్సెస్ సాధించిన ఉత్సాహంతో తొర్రూరు లో సోమవారం మరో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు. మహబూబాబాద్ డి.ఆర్.డి.ఎ, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామా ఉపేందర్ గార్డెన్స్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మెగా జాబ్ మేళా కు 80 ప్రముఖ మల్టీ నేషనల్, జాతీయ, స్థానిక కంపెనీలు 14 వేలకు పైగా ఉద్యోగాలు ఇవ్వనున్నాయి. నెలకు రూ.10 వేల నుంచి రూ.30 వేలకు పైగా ప్యాకేజీలతో ఈ ఉద్యోగాలు కల్పించనున్నాయి. అర్హతలు, ప్రతిభను బట్టి అవకాశాలు వస్తాయి. ఈ నెల 20న తెలంగాణ ప్రభుత్వం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో పాలకుర్తిలో నిర్వహించిన మెగా జాబ్ మేళా సక్సెస్ అయి, మేళాలు హాజరైన వారిలో సగానికి పైగా మందికి ఉద్యోగాలు రావడంతో రెట్టించిన ఉత్సాహంతో తొర్రూరు జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. జాబ్ మేళా కు వచ్చే యువత కొరకు అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి స్వయంగా అప్పాయింట్మెంట్ లెటర్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందించనున్నారు.ఈ జాబ్ మేళాలో ఫార్మా, ఐటి, బ్యాంకింగ్, హస్పిటల్ ఇండస్ట్రియల్, సాఫ్ట్ వేర్, మార్కెటింగ్, ఫైనాన్స్ ఇలా అనేక రంగాల్లో అపోలో, ఎంపవర్ మెంట్ సర్వీసెస్, విప్రో, ఆమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాంటి అనేక కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పిస్తారు. ఈ ఉద్యోగాలలో చేరిన తరువాత పని అనుభవముతో భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మొత్తంలో జీత భత్యాలు సంపాదించుకోవచ్చు. మంచి అవకాశలు పొందవచ్చును.కాగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తొర్రూరు, పెద్ద వంగర, రాయపర్తి మండలాలు, పాలకుర్తి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు.



## తండ ధర్మారం వినాయక పూజలో మహబూబ్ నగర్ కలెక్టర్

**మరిపెడ, సెప్టెంబరు 24(మనం న్యూస్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామంలో స్థానిక గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ కలెక్టర్ గుగులోతు రవి హాజరైయ్యారు. ఆయన వెంట మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, స్థానిక సర్పంచ్ గుగులోతు లక్ష్మీ లక్పతి, ఏసిఎస్ డైరెక్టర్ బాలకిషన్, గుగులోత్ తిరుపతి, మాజీ సర్పంచ్ బాబు నాయక్, కోబల్ సింగ్, ఉప సర్పంచ్ సేల, హచ్చు, మాజీ సర్పంచ్ పెద్ద వెంకన్న పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు

**ఎస్ఎఫ్ఐ వీరబాబు**

**మరిపెడ, సెప్టెంబరు 24(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం స్పందించి హాస్టల్ విద్యార్థులకు అన్నం ప్లేట్స్ వాటర్ గ్లాస్ స్నాక్స్ కప్పు బెడ్ షీట్ కార్పెట్ నోట్బుక్స్ ఈ సామాగ్రిని ప్రభుత్వం అందించినందుకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరపున ఎస్ఎఫ్ఐ వీరబాబు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదివారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు పెద్దపీట వేయాలని మరెన్నో సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం మరిపెడ ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు అన్నం ప్లేటు నోట్ బుక్స్ బెడ్షీట్ కార్పెట్ గ్లాసు స్నాక్స్ కప్పు హాస్టల్ వార్డెన్ బాలరాజుతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు వర్కర్స్ వాచ్మెన్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మండల నాయకులున్నారు.

## సీపీఐ పోరాట ఫలితమే బైపాస్ రోడ్

**– సీపీఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**మరిపెడ, సెప్టెంబరు 24(మనం న్యూస్):** నీలికుర్తి గ్రామంలో 8 ఫీట్ల రోడ్డుతో వాహనాలు రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 30 ఫీట్ రోడ్డు చేయడానికి కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామంలో ఉన్న ప్రజలు ఇళ్లను కోల్పోవాల్సి వస్తుందని ప్రజలు ఒప్పుకోలేదు. దీంతో గ్రామ చివర్లో నుంచి బైపాస్ రోడ్డుని గ్రామాలకి వెళ్లడానికి సులువుగా వ్యవసాయ వాహనాలు వ్యవసాయ పనిముట్లు అంశాలకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేకుండా బైపాస్ ను నిర్మించడం జరిగింది. దీనికి సీపీఐ గత పది సంవత్సరాల నుంచి పోరాటం చేసిందని, ఎట్టకేలకు బైపాస్ రోడ్డు నిర్మాణించినందుకు ప్రభుత్వానికి స్థానిక ప్రజాపతినిధులకి కృతజ్ఞతలు తెలిపారు.



## మంత్రి హరీష్ రావు పర్యటన విజయవంతం చేయాలి

**– బహిరంగ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలి**
**– అభివృద్ధికి మారుపేరు బీఆర్ఎస్ : రెడ్యానాయక్**

**మరిపెడ,సెప్టెంబర్ 24 ( మనం న్యూస్):** ఈ నెల 28వ తేదిన మరిపెడలో పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు చేసేందుకు వస్తున్న మంత్రి హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని, అనంతరం జరిగే భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం ఆయన మంత్రి రాకపై నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో మరిపెడ మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరు బీఆర్ఎస్ ప్రభుత్వమని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఎంతో వృద్ధిలోకి వచ్చిందన్నారు. మరిపెడ మండల కేంద్రానికి 100 పడకల ఆస్పత్రి రావటం సంతోషంగా ఉందని, చిన్న పట్టణాలకు సైతం నిధులు కేటాయిస్తు ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తున్న కేసీఆర్ మరో మారు గెలిచి హ్యాట్రిక్ సీఎం అవుతారినన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు, జిల్లా నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, రామడుగు అచ్యుతరావు, గుగులోత్ వెంకన్న, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్మెన్ గుగులోత్ సింధూర రవి, ఏడు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సీఎం కేసీఆర్ దేవుడు

**ఎమ్మెల్యే రెడ్యానాయక్ కే మా ఓటు**



**మరిపెడ, సెప్టెంబరు 24(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ వికలాంగుల దేవుడని వికలాంగు లకు రూ.4016 ఇస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని డోర్నకల్ నియోజకవర్గం దివ్యంగుల సంఘం నాయకులు అన్నారు. ఆదివారం వారు మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో గుడిపూడి నవీన్ రావుని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తమ మద్దతు డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కే మా ఓటు అని, భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హరి నాయక్, దిగజర్ల శ్రీనివాస్, లతీఫ్, దుస్స నర్సయ్య, రెడ్డి, మునేశ్, గంధసిరి కృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు వాగుపై వంతెన నిర్మించాలి

**బీఎస్పీ జిల్లా ఇంచార్జి ఎల్. విజయ్ కాంత్**



**మరిపెడ,సెప్టెంబర్ 24 ( మనం న్యూస్):** తానంచర్ల, కోట్యాతండా మధ్యన ఉన్న పాలేరు వాగుపై వెంటనే బ్రిడ్జిని నిర్మిచాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జి ఎల్.విజయ్ కాంత్ అన్నారు. ఆదివారం ఆయన జిల్లా నాయకులతో కలిసి లొలెవల్ బ్రిడ్జి ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానంచర్ల నుంచి వాల్య తండకు పోయే రోడ్డు మార్గంలో పాలేరు వాగుపై వున్నా పురాతనమైన బ్రిడ్జి శిథిలమై కూలిపోవడం వల్ల రాకపోకలకుతీవ్ర అంతరాయం కలిగి అటువైపుగా ఉన్న వివిధ గ్రామపంచాయతీ ప్రజలుమండల కేంద్రమైన మరిపెడ బంగ్లాకి రావాలంటే తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అత్యవసర సమయాల్లో ప్రయాణం చేయాలంటే వీలు కుదరక చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందన్నారు. సందర్శించిన వారిలో, జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐతం ఉపేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు భాషిపంగు మహేందర్, తానంచర్ల సెక్టార్ కమిటీ అధ్యక్షుడు పోలెపాక ప్రవీణ్ పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

### – జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు

**మరిపెడ, సెప్టెంబర్ 24(మనం న్యూస్ ):** అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. ఆదివారం మరిపెడ పట్టణ



కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ నవరాత్రి ఉత్సవాల ఆర్గనైజర్ రేసు సత్తిరెడ్డి,సునీత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా నవీన్ రావు గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నదానం మహాదానమన్నారు. గణేష్ మండపాల వద్ద అన్నదానం చేయడంతో ప్రజల మధ్య ఆధ్యాత్మికత పెంపొందుతుందని తెలిపారు.అన్నదాన కార్యక్రమాలు హైందవ సంస్కతిలో భాగమని పేర్కొన్నారు.విఘ్నేశ్వరుడిని పూజిస్తే ప్రకృతిని గౌరవించినట్లేనని వివరించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి,జెడ్పీటీసీ తేజావత్ శారద రవీందర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుతారావు, వుప్పల నాగేశ్వర రావు,అంబటి వెంకట రెడ్డి,వేర్మారెడ్డి కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్,విష్ణువర్ధన్, దుగుంట్ల వెంకన్న,సురేష్,కరుణాకర్ రెడ్డి,రాంబాబు,లతీఫ్, వంగ నిరంజన్,శ్రీధర్ రెడ్డి, రేపాల యాదయ్య,రామచంద్రయ్య, యాదగిరి, బోనగిరి సత్యానారాయణ,రవికుమార్,సల్మాన్, భద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ భారత్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**దంతాలపల్లి,సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** అన్నదానం మహాదానం అని,అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప కార్యక్రమం అని న్యూ భారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మిట్టకొల సత్యనారాయణ అన్నారు. న్యూ భారత్



యూత్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీ.శే తండా విష్ణువర్ధన్ జ్ఞాపకార్థం వారి కుమారుడు తండా సాయి వైభవ్ ఆర్థిక సాయంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు.గతంలో న్యూ భారత్ యూత్ చేపట్టిన పలు సేవా కార్యక్రమాల్లో విష్ణువర్ధన్ పాల్గొనేవారని,అదే రీతిలో వారి కుమారుడు సాయి వైభవ్ కూడా యూత్ చేసే సేవా కార్యక్రమంలో తమ వంతు సహకారాలు ఉంటాయని తెలుపడం సంతోషకరం అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సోము సుందర్,న్యూ భారత్ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కారుపోతుల రాములు గౌడ్,ప్రధాన కార్యదర్శి జుజ్జూరు వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కన్న కర్ణాకర్, రాచకొండ రామ్మూర్తి, మడుపు రామాచారి, గంధసిరి లక్ష్మయ్య,గుడికందుల యాకయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదానం... మహదానం..

### –ఎమ్మెల్యే డి యస్ రెడ్యానాయక్

**దంతాలపల్లి సెప్టెంబర్24 (మనం న్యూస్) :** ఆదర్శ యూత్ (బస్టాండ్) కుమ్మరి కుంట్ల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమానికి హాజరై,ప్రారంభించిన డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గణనాధుని వేడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ మల్లారెడ్డి, బారసా నాయకులు నూకల గౌతంరెడ్డి యువజన మండల అధ్యక్షుడు వీరబోయిన కిషోర్ ఎంపీటీసీ వెంకన్న యూత్ అధ్యక్షులు చిల్లా నిరంజన్ , బాలరాజు,దుబ్బకుల అవిలయ్య చిల్ల రామకృష్ణ. , చిల్ల మధు సాలయ్య, యాకన్న. కోడి సోమన్న చిల్ల ఉమేష్ చిల్ల పెద్ద వీరేష్ కారుపోతుల శ్రీనివాస్ పాక ధర్మయ్య పాల్గొన్నారు.



## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఘనంగా నిర్వహించాం

### పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వెల్తురు నరేష్

**తొర్రూర్, సెప్టెంబర్ 24 ( మనం న్యూస్ ):** జనసేన పార్టీ మూడవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెల్తురు నరేష్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జనసేన సభ్యత్వ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.....ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గంలో మొత్తం 257 జనసేన క్రియాశీలక సభ్యత్వాలు చేర్పించామని. ఈ సభ్యత్వం తీసుకున్నవారికి ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు 5 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వబడునని అదేవిధంగా స్వల్ప గాయాలు అయినప్పుడు 50 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 32 మంది జనసేన ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రకటించే ఆవకాశం ఉందని పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడించారు. అదేవిధంగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి మనోగతం బుక్కులు, బ్యాగు, పార్టీ గుర్తు అయిన గ్లాసు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండ్లె ఉమేష్, సీనియర్ నాయకులు , సలహాదారులు రేగురి సాయికిరణ్, డివిజన్ జనరల్ సెక్రటరీ చింతల మధు, డివిజన్ ఉపాధ్యక్షులు జలకం



శివకుమార్, గాడి పెళ్లి సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆ కారపు సురేష్, చింతల సందీప్, ఈదునూరి సతీష్, మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శంకర్ ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు పొరండ్ల సందీప్, గట్ల సతీష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కుంభం మహేష్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఈదునూరి మహేష్, ఈదునూరి సతీష్, పెద్ద వంగర మండల జనసేన అధ్యక్షులు కసిర బోయిన రాజశేఖర్, ఉపాధ్యక్షులు గద్దల అశోక్,జన సైనికులు , తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నా రు. జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్ధలతో గణపతి కుంకుమ పూజ

### ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు విజయగాంధీ

**మణుగూరు, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** మణుగూరు సుందరయ్య నగర్ నందు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కుంకుమపువ్వు కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ పాల్గొన్న భక్తులందరూ వరసిద్ధి వినాయకుడి అనుగ్రహం కృపా కటాక్షాలు కలగాలని కోరుకున్నారు. విగ్రహ దాత శ్రీకాంత్ వారు దంపతులు పూజా కార్యక్రమం పాల్గొని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు బట్ట విజయ గాంధీ హాజరై పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు ,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చెన్నుపాటి హరిబాబు ఎడారి శ్రీను అక్కినపల్లి సత్యనారాయణ చక్రధర్ బంటి రాజు శివ నాగరాజు భాస్కర్



అశోక్ మాధవి రమ సాయి కృష్ణ నగేష్ వెంకటేశ్వర్లు గిరి సంతు చక్రధర్ ప్రసాదు రాజేష్ మున్నా బబ్బు రవి రంజిత్ ఎడారి ఉదయ్ కిరణ్ ధర్మతేజ మహేష్ మాధవి రమప్రసాద్ మాధవి రమ భాగ్యశ్రీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి నవభారత వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 108 కలశ అభిషేకం

**పాల్వంచ, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం నుండి ఈ నెల 26 మంగళవారం వరకు 108 కలశ అభిషేకం నిర్వహించనున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 25న 8:30 నుంచి 108 కలశ అభిషేకం విశేష తీర్థప్రసాద నివేదన తీర్థ గోష్టి, సాయంత్రం 6:00 నుండి స్వామివారి ఊంజల్ సేవ ఉంటుంది. 26న ఉదయం 9 గంటల నుండి వెంకటేశ్వర తిరునక్షత్ర లక్ష్య తులసి పుష్పార్చన విశేష ప్రసాద నివేదన పండితులకు సన్మానం ఉంటుంది. అదే రోజు సాయంత్రం 5:30 గంటలకు శ్రీ శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారికి కల్యాణ మహోత్సవము ఉత్సవం సమాప్తమవుతుందని ఆలయ ప్రధాన అర్చకులు ఎన్ శేషాచార్యలు తెలిపారు.

## నామ వెంకట్రావమ్మకు టిడిపి నాయకుల నివాళి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నామ ప్రసాద్ మాతృమూర్తి వెంకట్రావమ్మకు టిడిపి నాయకులు నివాళులర్పించారు. ఆమె



దశ దిన కర్మకు హాజరైన ఖమ్మం పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం వెంకట్రావమ్మ చిత్రపటానికి పూలమల వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి వెంట పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కొండబాల కరుణాకర్ , నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు అరెకట్ల కొండలరావు , చేతుల నాగేశ్వరరావు, మల్లెంపాటి అప్పారావు, నల్లమాస మల్లయ్య, ఇస్లావత్ ప్రసాద్ , కొప్పుల వెంకట్రావు, మల్లీడి రమేష్ కొలిశెట్టి భిక్షం కన్నేటి పృధ్వీ, ఉయ్యాల ఉపేందర్ , జక్కంపూడి రామానుజం మండల నాయకులు ఉన్నారు.

## ఉన్నం వెంకమ్మ కి కాంగ్రెస్ నాయకుల నివాళి

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24 (మనం న్యూస్) :** తిరుమలాయ పాలెం మండలం గోపాలపురం గ్రామంలో మరణించిన ఉన్నం వెంకమ్మ పార్థివ దేహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి



నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.